# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్
శనివారం। 04 । నవంబర్ । 2023 । పేజీలు : 12




ఖమ్మంలో కేసీఆర్ సభా స్థలిని పోలీస్ అధికారులతో పరిశీలించిన మంత్రి పువ్వాడ (వార్త 12లో..)



# 5న మహానేత కేసీఆర్‌కు ఘనస్వాగతం పలుకుదాం...

**– రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ కే సాధ్యం**

**– రాజ్యసభ ఎంపి వద్దిరాజు రవిచంద్ర**

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 3 (మనం ప్రతినిధి):** ఈ నెల 5న కొత్తగూడెం విచ్చేయనున్న మహానేత కేసీఆర్ కు అపూర్వ స్వాగతం పలుకుదామని, ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దామని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.ఎన్నికలవేళ మాయ మాటలతో ప్రజలను మభ్య పెట్టేందుకు వచ్చేవారిని నమ్మకుండా వారిని తిప్పి కొట్టాలని రాష్ట్ర అభివృద్ధి ఒక కేసీఆర్ తోనే సాధ్యమని పేదలకు ఉపయోగకరమైన అద్భుతమైన మేనిఫెస్టో కెసిఆర్ సొంతమని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఈనెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగూడెంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేసేందుకు, సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన ఆయన తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, పినపాక అశ్వారావుపేట ల ఇన్చార్జులు కోనేరు సత్యనారాయణ, వెంకటరమణ లతో కలిసి మాట్లాడారు.ఎన్నికలప్పుడు డబ్బు సంచులతో వచ్చి మాయ చెప్పి 11లో..



# తొలిరోజు 8 నామినేషన్లు

**ఖమ్మానికి 3, పాలేరుకు 2**

**కొత్తగూడేనికి 2, ఇల్లందుకు 1**

**ఆరు నియోజకవర్గాలకు నిల్**

**ఖమ్మం, నవంబర్ 3(మనం బ్యూరో):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి రోజు శుక్రవారం ఎనిమిది నామినేషన్లు దాఖలయ్యాయి. ఖమ్మం జిల్లాలో ఐదు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూడు నామినేషన్లు వచ్చాయి. ఆరు నియోజకవర్గాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. ఖమ్మానికి కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు నామినేషన్ వేశారు. ఇండిపెండెంట్లుగా కొంకిమల్ల సాయికుమార్, కాటేపల్లి శైలజ నామినేషన్ దాఖలు చేశారు. పాలేరుకు ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిగా పసుపులేటి శ్రీనివాసరావు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా బుడగజంగం సాయిలు నామినేషన్ దాఖలు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇల్లందుకు ఇండిపెండెంట్‌గా పోలే బోయిన రవి, కొత్తగూడెం నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులుగా గుండపనేని సతీష్, ఇమంది ఉదయ్ కుమార్ నామినేషన్లు దాఖలు చేశారు. వైరా, మధిర, సతుపల్లి, పినపాక, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గాలకు నామినేషన్లు దాఖలు కాలేదు.



# నా కళ్ల ముందే కాంగ్రెస్ గెలుపు... కనబడుతోంది

**– రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి అధికారం ఖాయం**

**– మీ దగ్గర దోచుకున్న డబ్బే మీకు పంచేందుకు కందాళ సిద్ధమయ్యాడు**

**– అవి మీవే... తీసుకొని హస్తానికి ఓట్లు వేయండి**

**– కూసుమంచి మండలం ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి..** 2లో..



# తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసిఆర్‌దే..

**– ఆలోచించి ఓటెయ్యండి.. మరో ఐదేళ్లు సేవ చేస్తా**

**– బిఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి**

వివరాలు 2లో



# రాజ్యమేలుతున్న అరాచకం

**కబ్జాల నుండి నగరాన్ని రక్షిస్తా**

**ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి తుమ్మల**

**ఖమ్మం, నవంబర్ 3(మనం బ్యూరో):** ఖమ్మం నగరంలో అరాచకం రాజ్యమేలుతోందని, కబ్జాల నుండి నగరాన్ని రక్షిస్తానని, అందుకు కాంగ్రెస్‌ను గెలిపించాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక 50 డివిజన్‌లో గొడవర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మల మాట్లాడుతూ ఇసుక నుండి మట్టి దాకా దోపిడి దొంగల పాలయ్యిందని, సామాన్యుడు ఒక ప్లాటు కొనుక్కుంటే దాన్ని కూడా ఎపుడు ఎవరొచ్చి కబ్జా చేస్తారోనని బిక్కు బిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నగరంలో కొత్తగా ట్రాన్స్‌ఫోర్టు మాఫియా కూడా వెలుగులోకి వచ్చిందన్నారు. ఈ దుర్మార్గపు పాలన నుండి ఖమ్మం నగర ప్రజలు బయట పడాలంటే కాంగ్రెస్‌నీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకోండ రాధా కిషోర్, నాయకులు సాధు రమేష్ రెడ్డి, శెట్టి రంగారావు, దుద్దుకూరి వెంకటేశ్వరరావు, లింగం నరేందర్, బీరెడ్డి రమేష్ పాల్గొన్నారు.

# నా కళ్ల ముందే కాంగ్రెస్ గెలుపు... కనబడుతోంది

– రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి అధికారం ఖాయం
– మీ దగ్గర దోచుకున్న డబ్బే మీకు పంచేందుకు కందాళ సిద్ధమయ్యాడు
– అవి మీవే... తీసుకొని హస్తానికి ఓట్లు వేయండి
– కూసుమంచి మండలం ఎన్నికల ప్రచారంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**కూసుమంచి, నవంబర్ 3(మనం న్యూస్):** నా కళ్ల ముందే తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు... నా మెజారిటీ కనబడుతోంది. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలోని మునిగేపల్లి, అగ్రహారం, నేలపట్ల, వెంకటాపురం, కోక్యాతండా, లోక్యా తండా, తురకగూడెం, కిష్టాపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన పొంగులేటికి ప్రతి గ్రామంలోనూ డప్పు చప్పుళ్లు, కోలాటం నృత్యాలతో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది బీఆర్ఎస్ పార్టీ అధికారానికి దూరమవుతూ వస్తుందని విమర్శించారు. ప్రజల ఆశీస్సులు, దీవెనలతో పాలేరులో తాను... రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టబోతుందన్నారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని జోస్యం చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక సోనియమ్మ ప్రకటించిన ఆరు హామీలను అమలు చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలనగానే బీఆర్ఎస్ పార్టీ నేతలు డబ్బు సంచులతో బయలుదేరారని విమర్శించారు. అదే కోవలో కందాల కూడా డబ్బులతో పాలేరు వాసులను మభ్యపెట్టేందుకు సిద్దమయ్యాడని విమర్శించారు. అవి మీవే... వాటిని తీసుకొని హస్తానికి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కేసీఆర్... పాలేరులో కందాల చెంప చెల్లుమనిపించేలా తీర్పుండాలన్నారు. దళితులను, బీసీలను, గిరిజనులతో పాటు అన్ని వర్గాల వారిని మభ్యపెట్టిన హీనుడు కేసీఆర్ అని విమర్శించారు. మహిళలకు, వృద్ధులకు, నిరుద్యోగులకు, వికలాంగులకు, రైతులతో పాటు అన్ని వర్గాల వారికి న్యాయం ఇందిరమ్మ రాజ్యంలో తప్పకుండా జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవిలో ఉన్నవారు, మరికొంతమంది నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసిఆర్ దే

– ఆలోచించి ఓటెయ్యండి.. మరో ఐదేళ్లు సేవ చేస్తా
– బిఆర్ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి



**నేలకొండపల్లి, నవంబర్ 3(మనం న్యూస్) :** దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల పేదల అభివృద్దే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయమని బీఆర్ఎస్ పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తకొత్తూరు, తిరుమలాపురంతండా, అజయ్ తండా, రాజారాంపేట, రాజేశ్వరపురం, మూటాపురం, శంకరగిరి తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, పూలమాలలతో కందాలకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. తొలుత నేలకొండపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్ లో చేరడంతో వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ 24 గంటలు పేదల గురించి ఆలోచించే మంచి మనసున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కందాలకే దక్కిందన్నారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల బిడ్డలు ప్రతి ఒక్కరు చదువుకోవాలని చదువుకుంటేనే ఆ కుటుంబంతో పాటు సమాజం బాగుపడుతుందన్నారు. పేద విద్యార్థులంతా చక్కగా చదువుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రానున్న ఐదు ఏళ్లు మరింత అభివృద్ధి చేసేందుకు నిండు మనసుతో ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ను తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, రైతుబంధు సమావేశం మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, పార్టీ మండల కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, కోటి సైదారెడ్డి, సర్పంచులు రాయపూడి నవీన్, వల్లాల రాధాకృష్ణ, భూక్య సుధాకర్, ఎంపిటిసి శీలం వెంకటలక్ష్మి, వంగవీటి నాగేశ్వరరావు, గొలుసు రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమ జంట ఆత్మహత్య

**వైరా, నవంబర్ 3( మనం న్యూస్ ):** ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన వైరా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలో జరిగింది. మృతులు బోనకల్ మండలం రాపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన వారీగా గుర్తించారు. పోలీస్ లు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. బోనకల్లు మండలం రాపల్లి గ్రామానికి చెందిన చింతల సుమంత్ (20),బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన దారగాని ఐశ్వర్య (17) ఇరువురు ప్రేమించుకున్నారు. ఇద్దరూ కలిసి గత పది రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఐశ్వర్య కనిపించడం లేదంటూ యువతి తల్లిదండ్రులు బోనకల్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటినుంచి యువతీ యువకుల కోసం పోలీసులు గాలించినా వారి ఆచూకీ లభించలేదు. వైరా రిజర్వాయర్ ఆనకట్ట వద్దకు బైక్ పై వచ్చి పంట చేను పక్కన ఉన్న వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. శుక్రవారం ఉదయం పంట పొలానికి వచ్చిన రైతు కాశయ్య చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డ వారిని చూసి వైరా పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని ఏసీపీ రహమాన్, ఎస్ఐ మేడ ప్రసాద్ పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాలను మధిర ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.



# ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది

మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు
పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

**బోనకల్, నవంబర్ 3 ( మనం న్యూస్):** ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. బోనకల్ మండల కేంద్రంలోని గిరిజన కాలనీకి చెందిన కుటుంబాలు కమల్ రాజు సమక్షంలో శుక్రవారం బిఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్న ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈసారి మధిరలో గెలవబోయేది బిఆర్ఎస్ పార్టీయేనన్నారు. రాబోయే రోజుల్లో మధిర అభివృద్ధి అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి బానోత్ కొండా, బోనకల్ మండల బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ చేబ్రోలు మల్లికార్జున్ రావు , బోనకల్ సహకార సంఘం అధ్యక్షులు చావా వెంకటేశ్వరావు , మధిర ఏఎంసి బంధం శ్రీనివాస రావు , బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి తేళ్ళూరి రమేష్ , రైతుబంధు కన్వీనర్ మోర్ల నరసింహారావు ,పోటు వెంకటేశ్వర్లు ,భూక్యా సైదా , మురళి , గుగులోత్ శ్రీను , భూక్యా శ్రీను, బానోతు రాజు, గోంగూర రమేష్, గంగుల పుల్లయ్య ,మాజీ ఎంపిటిసి మందా హైమావతి , అంతోటి జమలమ్మ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గోనారు.పార్టీలోకి చేరిన వారిలో..బాధవత్ నాగేశ్వర రావు,భూక్యా కుమార్,తేజవత్ సక్రు,భాధవత్ సాంబా, భాదవత్ వెంకటకృష్ణ, భాధవత్ దుర్గ ప్రసాద్, గుగులోత్ శేఖర్,కోట మురళి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముస్లింల అభివృద్ధి

మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య





**మధిర, నవంబర్3(మనం న్యూస్):** కాంగ్రెస్తోనే ముస్లింల అభివృద్ధి అని మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్యవిక్రమాదిత్య అన్నారు. ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా శుక్రవారం మధిర పట్టణంలో ముస్లిం బజార్ నందు ఆయన ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల్లో ప్రకటించి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ తొమ్మిదేళ్లు గడుస్తున్నా ఎందుకు ఆ హామీని అమలు చేయడం లేదని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో, రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు. వారి సంక్షేమం కోసం అనేక పథకాలు, ఫలాలు కాంగ్రెస్ అందించిందన్నారు. షాదిఖానాలు, మసీదుల అభివృద్ధి, ఈద్గా నిర్మాణం, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ముస్లిం మైనార్టీలకు సరైన ప్రాధాన్యత అందించిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రేగా గెలవాలి... అభివృద్ధి కొనసాగాలి..

...3కీ మీ కాలి నడక....
...మోకాళ్ళ పైన 100 మెట్లు ఎక్కి న రేగా అభిమాని కండే దేవేందర్...
...రేగా గెలుపు కోసం ప్రఖ్యాత...
...విజయవాడ గుణదల మేరీ మాత చర్చి లో ప్రార్థనలు..



**కరకగూడెం, నవంబర్ 3 (మనం న్యూస్):** రేగా మరో మారు గెలవాలి... అభివృద్ధి కొనసాగాలి అని రేగ వీరాభిమాని కంటి వైద్యాధికారి కండే దేవేందర్ ఆకాంక్షించారు. ఆళ్లపల్లి మండలానికి చెందిన డాక్టర్ కండే దేవేందర్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు వీరాభిమాని. ఆయన మిత్రులు బొమ్మెర అనిల్ తో కలిసి శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ పట్టణానికి సమీపంలోని ప్రఖ్యాత గుణదల మేరీ మాత చర్చిలో ఏసుప్రభు సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత వారు విజయవాడ పట్టణం నుండి మూడు కిలోమీటర్లు పాదయాత్ర చేసి గుట్టపైన ఉన్న చర్చికి సుమారు 100 మెట్లను మోకాళ్లపై ఎక్కి ఏసుప్రభు సన్నిధికి చేరుకున్నారు. అనంతరం ఆ చర్చి పాస్టర్ చే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రేగా కాంతారావు లాంటి గొప్ప వ్యక్తి పినపాక నియోజకవర్గానికి కలకాలం సేవలు అందించాలని ఆ ప్రభువును వేడుకున్నట్లు వారు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు ఏసుప్రభు ఆశీర్వాదంతో భారి మెజార్టీతో గెలవడం తథ్యం అని అన్నారు. ఏజెన్సీ ప్రజల కష్టాలను చూసి చెల్లించే గొప్ప నాయకుడు రేగా కాంతారావు అని... అలాంటి గొప్ప నాయకుడిని సబ్బండ వర్గాలు పూర్తి మద్దతు తెలపాలని దేవేందర్ అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పే ప్రతిపక్ష పార్టీల మాటలకు మోసపోయి గోస పడొద్దు అన్నారు. అరాచక వాదులు కావాలా కష్టాలలో ఆదుకునే నాయకుడు రేఖ కాంతారావు కావాలా ప్రజలు ఆలోచన చేయాలని ఆయన అన్నారు. విజయవాడ నుండి వచ్చిన అనంతరం పినపాక నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటించి ప్రతి గ్రామంలో రేగా కాంతారావు అభివృద్ధి పనులను స్వచ్ఛందంగా వివరిస్తానని ఆయన మనం న్యూస్ కి తెలిపారు.

# విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి

**పీడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్**

**తిరుమలాయపాలెం, నవంబర్ 3(మనం న్యూస్):** విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని పీడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలాయపాలెం మండలం, రాజారం గ్రామంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పిడిఎస్యు అమరవీరుల వర్ధంతి సభలలో భాగంగా శ్రీపాద శ్రీహరి స్తూపం నుండి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. .ఈ సందర్భంగా ఆజాద్ మాట్లాడుతూ శ్రీహరి ఆశయాల కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి సహచరులు పేర్ల మన్సూర్, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, దీపిక, జిల్లా నాయకులు శ్రీకాంత్, కరుణ్, డివిజన్ నాయకులు మహేందర్, మహేష్, శ్రీకాంత్, లాల్ పాషా, పృథ్వి, గురు




స్వామి, శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి...

... సర్పంచులు శ్రీవాణి, నాగేశ్వరావు, ... ప్రతి కార్యకర్త ఓ సైనికుడు లా పనిచేయాలి..
...మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..




**కరకగూడెం, నవంబర్ 3 (మనం న్యూస్):** కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని 16 పంచాయతీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, సర్పంచులు పోలేబోయిన శ్రీవాణి, నాగేశ్వరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి ఐక్యమత్యంతో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ గారి రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ ప్రకటించినటువంటి 6 గ్యారంటీలను గడపగడపకు తెలియజేయలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ కంచుకోట లాంటి పినపాక నియోజకవర్గం గడ్డమీద అందరూ కష్టపడి గతంలో లాగానే మళ్లి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని ఆదేశించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అరాచకపాలన, నియంతపాలనను ప్రజలు గమనించారని, కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు ఉందని అటు దేశంలో ఇక్కడ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు,రైతులకు,నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోపినపాక నియోజకవర్గ నాయకులు బట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు సమత్ బట్టుపల్లి సర్పంచ్ పోలేబోయిన శ్రీవాణి,చిరుమల్ల ఉప సర్పంచ్ కొమరం వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పోలేబోయిన తిరుపతయ్య, నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ మిట్టపల్లి నితిన్, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల నాయకులు ఎర్ర సురేష్, జలగం కృష్ణ, మండల కార్యదర్శి షేక్ రఫీ,మండల నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీపాద శ్రీహరికి విప్లవ జోహార్లు




**తిరుమలాయపాలెం, నవంబర్ 3(మనం న్యూస్) :** విప్లవ విద్యార్థి ఉద్యమ వీరకిశోరం శ్రీపాద శ్రీహరి వర్ధంతి సందర్భంగా తిరుమలాయపాలెం మండలం, రాజారంలో ఉన్న ఆయన విగ్రహానికి పీడిఎస్‌యు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రె పాటి రమేష్ పాల్గొని మాట్లాడుతూ శ్రీహరి ఆశయాల కోసం ఉద్యమించాలన్నారు. పదేళ్లలో విద్యార్థులను, యువకులను మోసం చేసిన టిఆర్ఎస్ బిజెపి పార్టీలను నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. వీడియోస్ నాయకులు సాగర్ రామకృష్ణ యువతేజ్ యువతేజ్ సంపత్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ నాయకులు. మలుసూరు వీరస్వామి వెంకన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

**– కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు**



**ఏన్కూరు, నవంబర్ 3(మనం న్యూస్):** ఈ నెల 11వ తేదీన హైదరాబాదులో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఏన్కూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల ఇంచార్జ్ కూరపాటి ప్రభాకర్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వరూప మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఇంచార్జ్ ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ.. పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టేందుకు మాదిగల సత్తా ఏంటో చూపించాలన్నారు. పార్టీలకతీతంగా జాతి ఐక్యతను చాటుతూ మాదిగ గూడెంల్లోని ప్రతి ఇంటి నుండి లక్షలాదిగా హైదరాబాద్ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పూర్ణకంటి మైసారావు, పిల్లలమర్రి రాంబాబు, ఇసనపల్లి నాగేశ్వరావు, దమర్ల వీరయ్య, తగరం నాగేశ్వరావు, మాచర్ల శ్రీను, ఇసనపల్లి నరసింహారావు, యంద్రాతి సాయి, తడికమల్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన అభ్యర్థుల్ని గెలిపించండి

**తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ రమణాల లక్ష్మయ్య**



**తిరుమలాయపాలెం, నవంబర్ 3(మనం న్యూస్):** రాబోయే ఎన్నికల్లో బహుజన అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ వైస్ చైర్మన్ రమణాల లక్ష్మయ్య కోరారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంబేద్కర్ సెంటర్ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పాలేరు, ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. పాలేరు నియోజవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా మట్టి ప్రసాద్ (ఎస్సీ), ఖమ్మం నియోజవర్గం నుండి షేక్ అబ్దుల్ రహిమాన్ (జనరల్ స్థానంలో మైనార్టీ), వైరా నియోజవర్గం నుండి బాణొత్ భద్ర నాయక్ (ఎస్టి లంబాడ) బహుజన ముక్తి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్, బహుజన్ ముక్తి పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి మట్టి ప్రసాద్ ఆదివాసీ నాయకులు బుచ్చయ్య దొర, ఏం పి ఇన్చార్జి మోహన్ నాయక్ బి ఎం పి ఇన్చార్జి మోహన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ కొత్తగూడెం అధ్యక్షులు కేశవ నాయక్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక నాయకులు దేవి ,ఉపేంద్ర బాయ్, నరేంద్ర మురళి నాయక్, తిల్లాయపాలెం మండల అంబేద్కర్ వాదులు ఎన్ ఏసుబాబు, చిర్రా చిరంజీవి, కొమ్ము మహేష్ , చీమ రాకేష్, కొమ్ము వీరమ్మ కొమ్ము విజయ సీమ గురమ్మ కొమ్ము ప్రవీణ్ గుగ్గిల సురేష్ కొమ్ము కోటి కొమ్ము మహేష్ సంచు కలమ్మ , తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ కి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు

## అసంతృప్తితో మండల బిఆర్ఎస్ నాయకులు



**చర్ల, నవంబర్ 3(మనం న్యూస్):** మండల బిఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకులు తడికల లాలయ్య శుక్రవారం చర్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు రాజీనామా పత్రాన్ని చూపించారు. మండలంలో గత పది సంవత్సరాలుగా తన సామాజిక వర్గంతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో ముఖ్య నాయకులుగా మండలంలో తనదైన ముద్రను వేసుకున్న వ్యక్తి తడికల లాలయ్య శుక్రవారం ఆయన పార్టీకి రాజీనామా చేయటం జరిగింది. లాలయ్య మాట్లాడుతూ తాను మొదట్లో రాజకీయ ఓనమాలు దిద్దింది కాంగ్రెస్ పార్టీలోనేనని అప్పటి నాయకులు సిద్ధారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అనంతరం 1982 సంవత్సరం వార్డు మెంబర్గా పోటీ చేసి గెలిచిన తర్వాత టిడిపిలో ఆరు సంవత్సరాలు ఎన్టీఆర్, తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేసి అనంతరం ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులుగా పనిచేశారని తెలిపారు. అనంతరం తుమ్మల టిడిపిని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో ఆయనతో పాటే జిల్లా క్యాడర్ అంతా బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు తాను తనతో పాటు తన సామాజిక వర్గం తో కలిసి పార్టీ కోసం కష్టపడి పని చేశామని. కానీ మండల నాయకుల ఒంటెద్దు పోకడతో పార్టీలో వర్గ విభేదాలు మొదలయ్యాయని పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న ప్రస్తుత బి ఆర్ ఎస్ చర్ల మండల నాయకులు ప్రవర్తన సరిగా లేకపోవడం వలన పార్టీకి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగిందని తెలిపారు. పార్టీ లో కొంతమంది నాయకులు కావాలనే వర్గ పోరుకు ఆజ్యం వస్తున్నారని అన్నారు. ఇది ఇలాగనే కొనసాగితే రాబోయే ఎన్నికల్లో గెలుపు కష్టమే అని రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నారు.

# ఎన్నికల నియమావళి పాటించకపోతే చట్ట ప్రకారం చర్యలు తప్పవు

## – సమావేశాలకు సువిధ అనుమతి తప్పనిసరి – తహశీల్దార్ వీరభద్ర ప్రసాద్



**పినపాక, నవంబర్ 03(మనం న్యూస్) :** ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అందరూ ఎన్నికల నియమావళి పాటించాలని, లేకపోతే చట్టప్రకారం చర్యలుంటాయని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ అధికారికంగా షెడ్యుల్ ప్రకటించిందని నవంబర్ 30 తేదీన పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించబడుతాయని తెలిపారు.రాజకీయ పార్టీలు అనుమతి లేకుండా ర్యాలీలు, ఇతర సమావేశాలు నిర్వహించవద్దని సూచించారు. సువిధ యాప్ ద్వారా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. పోలీసుశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రూ.50 వేలకు మించి తీసుకెళ్తే అందుకు సంబంధించిన వివరాలను చూపించాల్సి ఉంటుందని తెలిపారు.అనుమతి లేకుండా గోడలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని, ప్రభుత్వ స్థలాల వద్ద ప్రచారం చేయవద్దని సూచించారు. ప్రజాస్వామ్యబద్ధంగా స్వేచ్ఛగా ఓటు వేసుకునేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బాలకృష్ణ, వీరభద్రం, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అండర్ 14 జూనియర్ కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన జి వి అకాడమీ

## .. విద్యార్థిప్రత్యేక అభినందనలు తెలియజేసిన అకాడమీ చైర్మన్ వెంపటి గోపీచంద్



**మధిర, నవంబర్3(మనం న్యూస్)** :గత నెలలో జరిగిన మధిర జోనల్ లెవెల్ జూనియర్ కబడ్డీ పోటీలో ఉత్తమ ప్రతిభ కనపర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన జీవి అకాడమీ నందు తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి జి శశికాంత్ .నిన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియం ఖమ్మంలో జరిగిన అండర్ -14 (జూనియర్) కబడ్డీ విభాగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ టి శ్రీనివాస్ రావు తెలియజేశారు. ఈ పోటీలలో మొత్తం 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో జీవి అకాడమీ విద్యార్థి సెలెక్ట్ అవ్వడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. ఈ సందర్భంగా అతనికి తర్ఫీదు ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ నీలిమ,పి రామకృష్ణ లను పాఠశాల చైర్మన్ వెంపటి గోపీచంద్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా స్టేట్ లెవెల్ మీట్ కు ఎంపికైన జి శశికాంత్ ను పాఠశాల చైర్మన్ వెంపటి గోపిచంద్ ,ప్రిన్సిపల్ టి శ్రీనివాస్ రావు,హెచ్ ఎం రాజేశ్వరి ,ఎండి నహీర్ సుల్తాన మరియు ఉపాధ్యాయ ని ఉపాధ్యాయులు అభినందించారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



**ఎర్రుపాలెం, నవంబర్ 3 (మనం న్యూస్):** మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యులు డాక్టర్ పుష్పలత, డాక్టర్ సమీర ఆధ్వర్యంలో ఏఎన్సి క్లినిక్ నిర్వహించారు. దీనిలో భాగంగా గర్భిణిలకు పరీక్షలు నిర్వహించి వారిలో రక్తహీనత ఉన్నవారిని గుర్తించి వారికి పౌష్టికాహారంలో భాగంగా ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు తీసుకోవాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా ఐరన్‌ఫోలిక్ మాత్రలు తీసుకోవాలని,గర్భిణీ లందరూ ప్రవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రసవానికి బనిగండ్లపాడు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని,ప్రయివేటు ఆసుపత్రులలో సిజేరియన్ ఆపరేషన్ చేసే అవవకాశాలు ఎక్కువగా ఉంటాయని,అదే ప్రభుత్వ ఆసుపత్రి లో అయితే సుఖప్రసవాలు జరిగే అవకాశం ఉంటుందని, ఆర్థికభారం పడకుండా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు సరళ, స్నేహ మరియు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో 22 కుటుంబాల చేరిక

### ..సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కందాళ



**కూసుమంచి, నవంబర్ 3(మనం న్యూస్):** కూసుమంచి మండలం బోడియ తండా గ్రామపంచాయతీకి చెందిన 22 కుటుంబాలు ఎమ్మెల్యే కందాల ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరాయి. బోడియా తండ వార్డు మెంబర్లు భూక్యా రవి,బాధావత్ భావుసింగ్, సీనియర్ నాయకులు భూక్యా మచ్చు,టిడిపి సీనియర్ నాయకులు అంగోత్ హనుమ,వెంకన్న తో పాటుగా 22 కుటుంబాలు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.

## 9 న సిపిఎం అభ్యర్థి నామినేషన్



**తిరుమలాయపాలెం, నవంబర్ 3 (మనం న్యూస్):** 9న పాలేరులో సిపిఎం అభ్యర్థి నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తెలిపారు. పిండిప్రోలు గ్రామంలో శుక్రవారం పప్పుల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేస్తుందని తెలిపారు. మండలంలో రైతుల కోసం భక్త రామదాసు ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలని రుణమాఫీ చేయాలని రైతుల డబ్బులు హోలో పెట్టొద్దని కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలని అనేక సమస్యల పైన ఆందోళన నిర్వమించిన సిపిఎంను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పద్మనాభుల సుధాకర్ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పప్పుల ఉపేందర్ నాగటి సురేష్ దొండేటి నిర్మలరావు అంగడి వీరస్వామి రామన బోయిన రవి పిట్టల పాపారావు చామకూరి అంజయ్య ఉపేందర్ గుడివాడ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 5న సిపిఎం వైరా నియోజకవర్గ స్థాయి సమావేశం



**వైరా, నవంబర్ 3(మనం న్యూస్) :** సిపిఐ(ఎం) వైరా నియోజకవర్గ స్థాయి సమావేశం నవంబర్ 5వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు వైరా పట్టణంలోని మధు విద్యాలయం నందు జరుగుతుందని వైరా నియోజకవర్గ ఇన్చార్జి భుక్యా వీరభద్రం తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, సుంకర సుధాకర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. వైరా నియోజకవర్గం పరిధిలోని వైరా, ఎన్కూర్, కొణిజర్ల, కారేపల్లి, జూలూరుపాడు మండలాలకు చెందిన మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రజాసంఘాల బాధ్యులు, ముఖ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# ఆదివాసీల పోరాటయోధుడు కొమరం భీమ్

## ఘనంగా కొమరం భీమ్ 83వ వర్ధంతి

**ఆళ్లపల్లి, నవంబర్ 3 (మనం న్యూస్):** ఆదివాసి హక్కుల పోరాట యోధుడు కొమరం భీమ్ 83వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో ఏఈడబ్ల్యూసిఏ జిల్లా కార్యదర్శి జోగా రాంబాబు, పాయం రమేష్ లు కొమరం భీమ్ చిత్ర పటానికి పూలమల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశం లో ఆదివాసిల పై నిజాం నవాబు సాగించిన దోపిడి దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ విరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన పోరాటయోధుడు కొమరం భీమ్ అని అన్నారు. ఆదివాసీల జీవన ప్రమాణాలకేజల్!జంగల్!!జమీన్!!! నినాదానికి ప్రతీక గా నిలిచి పోయారనీ కొండ, కోనల్లో, ప్రకృతి తో సహజీవనం సాగించే ఆదివాసి ప్రజల కు అడవిపై అన్ని హక్కు కల్పించడం సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తు 1928నుంచి 1940వరకు రణ బేరి మోగించిన కొమరం భీమ్ నిజాం సర్కార్ గుండెల్లో సింహస్వప్నంల మారాడని అన్నారు, అడవి పై హక్కు ఆదివాసి ప్రజలదే అనే స్ఫూర్తి తో అటవీ హక్కుల చట్టం, పీసా చట్టం,1/70చట్టాలను అమలు చేసి, ఆదివాసుల జీవన ప్రమాణాల ను మెరుగు పరచాలి, అటవీ హక్కుల చట్టం ప్రకారం రాష్ట్రం లో 2005కు ముందు సాగు చేసుకుంటున్న ఆదివాసులకు అటవీ భూములకు పట్టాలు ఇవ్వాలి. అటవీ హక్కుల పట్టాలు ఇచ్చిన వారందరికీ రైతు బంధు, రైతు భీమా, పంట రుణాలు, పంట నష్ట పరిహారం వంటి పథకాలాన్ని వర్తింపచేయాలని ప్రభుత్వానికోరారు.ఈ కార్యక్రమం లో కొమరం రాంబాబు, యర్ర య్య, నాగేశ్వరరావు, కిషన్, వసంత రావు, జోగయ్య, కల్తీ వసంత రావు, వెంకన్న, ముని, రవీందర్, బాలకృష్ణ, సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సభ దృష్ట్యా కొత్తగూడెంలో ట్రాఫిక్ ఆంక్షలు

## – కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 3 (మనంప్రతినిధి):** ఈ నెల 5వ తేదీన కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో జరగనున్న ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వాద సభ సందర్బంగా భద్రతా కారణాల దృష్ట్యా 4 గంటలపాటు ట్రాఫిక్ ఆంక్షలు,ట్రాఫిక్ మళ్ళింపులను విధించడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఈ రోజు ఒక ప్రకటనను విడుదల చేశారు.5 వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు భద్రతా కారణాల దృష్ట్యా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని, కావునా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ రెహమాన్ తెలిపారు.భద్రాచలం నుండి ఖమ్మం వైపు వెళ్ళు వాహనాలకు కొత్తగూడెం పట్టణంలోకి మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అనుమతి లేదు. భద్రాచలం నుండి పాల్వంచ మీదుగా టేకులపల్లి, ఇల్లందు నుండి ఖమ్మం వెళ్ళాలి.భద్రాచలం నుండి విజయవాడ వైపు వెళ్ళు వాహనాలు పాల్వంచ నుండి దమ్మపేట రోడ్, మాదారం, అన్నపురెడ్డిపల్లి, ఎర్రగుంట వద్ద విజయవాడ రోడ్ కు చేరుకొని వెళ్ళాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజల వద్దకే పాలన

## బహుజనులు పాలకులు కావాలి
## – ధర్మ సమాజ్ పార్టీ కొత్తగూడెం అభ్యర్థి జీవన్ కొప్పుల

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 3 (మనంప్రతినిధి):** ప్రజల వద్దకే పాలనని 100 శాతం అశోక ధర్మ పాలన చేస్తామని ధర్మసమాజ్ పార్టీ కొత్తగూడెం అభ్యర్థి జీవన్ కొప్పుల అన్నారు. శుక్రవారం ధర్మ సమాజ పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్. బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల స్వరాజ్య స్థాపనకు పదివేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి తెలంగాణలో స్వశక్తి, స్వధర్మంతో ధర్మ సమాజ్ పార్టీ ఏర్పాటు చేశారు. 2023 ఏప్రిల్ 30న హైదరాబాద్ కేంద్రంగా పార్టీని ఆవిష్కరించారు. అనంతరం నేటి ఎన్నికల బరిలో వందమంది అభ్యర్థులతో ప్రధాన పార్టీలు ఢీకొడుతూ సత్తా చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థిగా తనను నియమించం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వీర ప్రతాప్,కొమరం కాంతమ్మ, పడిగ శారద, మురళి, రవి, పావని, బానోత్ కాంతమ్మ, రమేష్, కుంజ కాంతమ్మ, పాల్గొన్నారు.




# సత్తుపల్లిలో నామినేషన్ ప్రక్రియకు సర్వం సిద్ధం

## తహశీల్దార్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు
## అభ్యర్థుల సందేహాలు తీర్చేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు
## సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

**సత్తుపల్లి, నవంబర్ 03(మనం న్యూస్):** ఈ నెల 30వ తేదీన జరుగునున్న సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను నామినేషన్ వేసేందుకు సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయంలో సర్వ సిద్ధం చేశారు, శుక్రవారం నుంచి ఈ నెల పదో తారీకు వరకు సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ సేకరించినట్లు ఈ మేరకు తాసిల్దార్ కార్యాలయం పరిసర ప్రాంతాలలో కేంద్ర బలగాలు స్థానిక పోలీసులుతో మూడు అంచల భారీ బందోబస్తు ను ఏర్పాటు చేశారు. నామినేషన్ సేకరించే తాసిల్దార్ కార్యాలయంకు 200 మీటర్లు దూరంలోనే అభ్యర్థుల అనుచరులు నిలిపి వేసేందుకు జాతీయ రహదారిపై అధికారులు ప్రత్యేకంగా మార్కింగ్ ఏర్పాటు చేసి భారీ కేట్లుతో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు, రెండువందల మీటర్ల దూరం నుంచి అభ్యర్థులతోపాటు అతనిని బలపరిచే వారిని మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతిస్తారు అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు. నామినేషన్ క్షుణ్ణంగా పరిశీలించేందుకు అధికారుల బృందాన్ని సిద్ధంగా ఉంచారు. అభ్యర్థులు నామినేషన్లు సత్తుపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి స్వీకరించనున్నారు, నామినేషన్ కి సమయం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు మాత్రమే ఈ నామినేషన్ కేంద్రంలో అభ్యర్థులు నామినేషన్ సేకరించినట్లు నామినేషన్ వేసే కేంద్రాన్ని శుక్రవారం ఉదయం సత్తుపల్లి ఏసిపి రామానుజం పరిశీలించారు, నామినేషన్ సందర్భంగా పోలీసు అధికారులు సిబ్బంది చేపట్టవలసిన విధులు గురించి ఏసీపీ పట్టణ సీఐ లు మోహన్ బాబు, స్థానిక ఎస్ఐ లకు పోలీస్ సిబ్బందికి విధుల గురించి వివరించారు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ సజావుగా వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు,...



## తొలిరోజు ఇల్లందుకు ఒక నామినేషన్ దాఖలు



**ఇల్లందు, నవంబర్ 03 (మనం న్యూస్):** ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గంలో శుక్రవారం తొలి రోజు ఒక నామినేషన్ దాఖలైంది. యుసిసిఆర్ఐఎంఎల్ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామం నివాసి పోల్లె బొయిన రవి నామినేషన్ వేశాడు.

## భరత్ టెక్నో స్కూల్ నందు ఘనంగా రెడ్ డే వేడుకలు



**మధిర, నవంబర్3(మనం న్యూస్):** భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్ అధినేతలు శీలం వెంకటరెడ్డి,విద్యాలత ఆదేశాల మేరకు శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో 'రెడ్ డే' వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రెడ్ డ్రస్సులు ధరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,స్రవంతి, రవీందర్ రెడ్డి,నాగరాజు,అజీమ్,పాషా, గణేష్,రమేష్,పిఈటీ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బరి లో రెబల్ అభ్యర్థిగా బట్టా విజయ్ గాంధీ వుంటాడా ?



**బూర్గంపహాడ్, నవంబర్ 3 (మనంన్యూస్):** పినపాక నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే టికెట్ ఆశించిన మాజీ జడ్పీటీసి బట్టా విజయ్ గాంధీ కి టికెట్ రాకపోవడంతో తన ఆత్మీయులతో నియోజకవర్గ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయడం ఆ సమావేశంలో తన అభిమానులు ఆత్మహత్యా ప్రయత్నం చేయడంతో ఈ వార్త రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం అయ్యింది. బట్టా విజయ్ గాంధీ రెబల్ అభ్యర్థిగా పోటీలో ఉంటాడా లేదా లేకపోతే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విజయ్ గాంధీ ని కాంప్రమైజ్ చేస్తుందా అనేది నియోజకవర్గంలో చర్చ మొదలు అయ్యింది. బట్టా విజయ్ గాంధీ కనుక రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తే ఆయన రూపంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు కి భంగపాటు తప్పదా అనేది నియోజకవర్గ ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలలో గుస గుసలు మొదలయ్యాయి మొత్తానికి బట్టా విజయ్ గాంధీ నిర్ణయంతో పినపాక నియోజకవర్గంలో ప్రకంపనలు మొదలు కానున్నాయా?వేచి చూడాల్సిందే.

## కొత్తగూడెం నియోజకవర్గానికి తొలిరోజు 2 ఇల్లందు 1 నామినేషన్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 3 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గం (117)నుండి తొలిరోజు ఇరువురు అభ్యర్థులు నామినేషన్ వేసారు. స్వతంత్ర అభ్యర్థులుగా జర్నలిస్టు, ఉషోదయ చారిటబుల్ ట్రస్ట్ అధినూఇమంది ఉదయ్ కుమార్, మరో స్వతంత్ర అభ్యర్థిగా టివిపిఎస్ అధ్యక్షులు గుండపనేని సతీష్ నిరాడంబరంగా తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఇల్లందు (111) నియోజకవర్గానికి , స్వతంత్ర అభ్యర్థిగా పోలే బోయిన రవి తన నామినేషన్ దాఖలు చేశారు. (110)పినపాక (118) అశ్వారావుపేట (119) భద్రాచలం ఒక్కరూ నామినేషన్ దాఖలు చేయలేదు.

# మండలంలో జిల్లా పంచాయతీ అధికారి విస్తృత పర్యటన



**ఆళ్లపల్లి, నవంబర్ 3 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి శ్రీ లక్కినేని లక్ష్మీ రమాకాంత్ శుక్రవారం మండల కేంద్రంలో విస్తృత పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా మండలంలోని ఆళ్లపల్లి, మర్కోడు, పాతూరు, రాఘవాపురం, రామానుజగూడెం, దొంగతోగు, గ్రామపంచాయతీలను సందర్శించరు. గ్రామపంచాయతీలలో చేపడుతున్న కార్యక్రమాలను నూతన గ్రామపంచాయతీ భవనాలను, పారిశుద్ధ్య కార్యక్రమలను, స్మశాన వాటికలను, నర్సరీలను పరిశీలించి మండలంలో కొన్ని పంచాయతీలలో పారిశుద్ధ పనులు మెరుగు పరచాలని సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని, డంపింగ్ యార్డు స్మశాన వాటికల ను వాడుకలోకి తీసుకురావాలని సూచించారు, మండలంలో ఫ్రైడే డ్రై డే నిర్వహిస్తూ పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించాలని మండల పంచాయతీ అధికారి బత్తిని శ్రీనివాసరావుకి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, తాటి నాగరాజు, కొరస అన్వేష్, ధారావత్ రాజా, పనిచంద్ర, కంటెట్ ,వెంకటేశ్వర్లు, మండల పరిషత్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు ,విజయ్ కుమారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని దీవించండి : ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి నవంబర్ 03(మనం న్యూస్):** సత్తుపల్లి మండల పరిధిలోని రామానగరం గ్రామంలో ప్రచార రథాన్ని ప్రారంభించడానికి కంటే ముందు సత్తుపల్లి పట్టణంలో స్థానిక ఆంజనేయ స్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి.అనంతరం రామానగరంలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ఈనెల 30వ తారీఖున జరుగునున్న ఎన్నికల కురుక్షేత్రంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజల కోసం పనిచేసే కెసిఆర్ నాయకత్వాన్ని ఆశీర్వదించాలని, నిరంతర ప్రజా సేవకుడిగా సత్తుపల్లి నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తూ నియోజకవర్గ ప్రజాసేవకుడిగా ఉన్న నన్ను రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఈ సందర్భంగా ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హిమావతి, స్థానిక సర్పంచ్ వేల్పుల కళావతి,మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ మహేష్, గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, గోగులముడి బాలాజీ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# బీరోలు గ్రామం లో పొంగులేటి కుటుంబానికి బ్రహ్మరథం



**తిరుమలాయపాలెం, నవంబర్ 3(మనం న్యూస్):** మండల పరిధిలోని బీరోలు ముజాతిపురం గ్రామాల్లో పొంగులేటి కుటుంబ సభ్యులకు ప్రజలు బ్రహ్మరథం పెట్టారు తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై పోటీ చేస్తున్న సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చిన కుటుంబ సభ్యులకు ప్రజలు ఎంతో అంగరంగ వైభవంగా భ్రమరాదం పట్టారు. మొదట పొంగులేటి సతీమణి శ్రీలక్ష్మికి సోదరుడు ప్రసాద్ రెడ్డికి మహిళలు కుంకుమ తిలకం దిద్ది హారతి ఇచ్చి స్వాగతం పలికారు. గ్రామంలో భారీ ఎత్తున మహిళల కోలాటాలు డబ్బుకు వాయిద్యాలు డిజె సౌండ్ లతో ఊరంతా పండగ వాతావరణం నెలకొన్నది ప్రతి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 6 గ్యారంటీలను అమలుతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొస్తుందని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని దీవించాలని ఆమె కోరారు. విద్యార్థుల బలిదానాలతో తెచ్చుకున్న రాష్ట్రంలో తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీని కాంగ్రెస్ పార్టీని మోసం చేసి లక్షల కోట్ల రూపాయల అవినీతి చేసి ఒక కుటుంబానికే పరిపాలన లబ్ధి చేకూరిందని ఆమె అన్నారు. డిసెంబర్ 30న జరిగే ఎన్నికల్లో అఖండ విజయంతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి చావా రామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మందడి ఇజ్రాయిల్ గుగ్గిళ్ళ అంబేద్కర్ ముదిరెడ్డి మోహన్ రెడ్డి కొప్పుల రాంరెడ్డి కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి మిరియాల విక్రమ్ రెడ్డి పానుగంటి పుల్లారెడ్డి గుండా రఘురాం రెడ్డి య న్నం సుధాకర్ రెడ్డి నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి కందుకూరి రుక్మాచారి దామల్ల ఉపేందర్ మట్టపల్లి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసిన రేగా.కాంతారావు అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..

## మండల వ్యాప్తంగా ముమ్మరంగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం



**కరకగూడెం నవంబర్ 3 (మనం న్యూస్):**మా గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు కె మా ఓటు అంటూ ప్రజలు అంటున్నారు.బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా గెలుపు కాంక్షిస్తూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు కారు గుర్తుకు ఓటు వేసి కాంతన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఇంకా మరింత అభివృద్ధి చేసేలా ప్రతి ఒక్కరు కారు గుర్తుకే ఓటేయాలని వారు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఐటీసీ గెస్ట్ హౌస్ లో వ్యయ పరిశీలక అధికారి



**బూర్గంపహాడ్, నవంబర్ 3 (మనంన్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలో గల సారపాక గ్రామం కు ఎన్నికల అధికారి విచ్చేశారు. శాసనసభ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాకు చేరుకున్న వ్యయ పరిశీలకులు అజయ్ లాల్ చంద్ సోనేజికు ఐటీసీ విశ్రాంతి భవనం నందు మొక్కను అందించి స్వాగతం పలికిన ఐటిడిఎ పిఓ పినపాక నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ప్రతీక్

### నేడు మెచ్చా పర్యటన



**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 03(మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉదయం 9గంటలకు వెంకటాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఉదయం 10 గంటలకు అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ మెయిన్ రోడ్డు లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. 11 గంటలకు తొట్టి పంపు గ్రామం ఒడ్డుగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 మర్రిగూడెం పంచాయతీ బుచ్చన్న గూడెం, రామకృష్ణాపురంలో, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. మధ్యాహ్నం,2 గం భోజన విరామం తీసుకుంటారు.మధ్యాహ్నం 3 గం మర్రిగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గం అబ్బుగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు రాజాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

### బీఆర్ఎస్ పార్టీ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజీనామా



**కరకగూడెం, నవంబర్ 3 (మనం న్యూస్):** కరకగూడెం మండలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన పూనెం.శంకరయ్య మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ తన ప్రాథమిక సభ్యత్వానికి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

### వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

#### మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళీకృష్ణ




**చర్ల,నవంబర్ 3:( మనం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మండల సీనియర్ నాయకులు చీమలప ూర్రి మురళీకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, మహిళల ఆకాంక్షలను ప్రభుత్వం వంచించిందని విమర్శించారు. లక్ష రూపాయల పంట రుణమాఫీ ఊసే లేదని లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయటం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు మరోసారి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మోసపోవద్దన్నారు. సామాజిక న్యాయం, అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కేసీఆర్, టిఆర్ఎస్ నాయకులు మండలంలో ఎంతమందికి రైతు రుణమాఫీ వర్తించిందో తెలపాలని డిమాండ్ చేశారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల సీనియర్ నాయకులు చీమకుర్తి వీరభద్రం, దేవ భక్తుని రామకృష్ణ ( అర్ కే ), ఉప్పల్ గూడెం సర్పంచ్ ఎలకం నరేంద్ర, చర్ల ఉపసర్పంచ్ సిరిపురపు శివ లక్ష్మీనారాయణ, సుందరి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## బల్క్ ఎస్ఎంఎస్, ఐవీఆర్ఎస్ ద్వారా చేసే ఫోన్స్ ఫోన్ కాల్స్ ముందస్తు అనుమతి తీసుకోవాలి

– డిపిఆర్ఓ శీలం శ్రీనివాస్

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 3 (మనంప్రతినిధి):** సర్వీస్ ప్రొవైడర్లు సెల్ కంపెనీలు బల్క్ ఎస్ఎంఎస్ కానీ ఐవీఆర్ఎస్ ద్వారా చేయు ఫోన్స్ ఫోన్ కాల్స్ గాని ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ముందస్తు ఎంసీఎంసీ కమిటీ ఆమోదం తీసుకోవాలని డిపిఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం లోని డి పి ఆర్ ఓ కార్యాలయంలో సర్వీస్ కంపెనీ అధికారులతో బల్క్ ఎస్ఎంఎస్ లు, ఐవిఆర్ఎస్ ద్వారా ఫోన్ కాల్స్ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముందస్తు అనుమతి లేకుండా బల్క్ ఎస్ఎంఎస్ లు కానీ ఐవిఆర్ఎస్ ద్వారా ఫోన్ కాల్స్ చేయడానికి కానీ అనుమతి లేదని, ముందస్తు అనుమతి తీసుకున్న తదుపరి మాత్రమే ఫోన్ కాల్స్ కానీ బల్క్ ఎస్ ఎం ఎస్ లు పంపడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. సిటీ కేబుల్ కేబుల్ లో ప్రసారమయ్యే ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ఎంసీఎంసీ కమిటీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎస్పి



కార్యాలయం నుండి నరేన్, సోషల్ మీడియా కమిటీ సభ్యులు దిలీప్, బిఎస్ఎన్ఎల్ ఎస్ డి ఈ సక్కు, సూపరిన్టెండ్ శివరాంజీ, జియా నుండి బండి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ధ్యేయం..

..6 గ్యారంటీలతో మీ ముందుకు శీనన్న... ..ఆదరించండి అభివృద్ధికి నాంది పలకండి...
.. గడపగడపకు ప్రచారంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి..

**తిరుమలాయపాలెం, నవంబర్ 3 (మనం న్యూస్):** పేదలందరి సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు ప్రచారంలో భాగంగా శుక్రవారం తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురంలో ప్రసాద్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి తన అన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చాలా మేరకు గుడిసెలు ఉండటానికి చూసి చలించి పోయారు. గడిచిన తొమ్మిదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ అంటూ మభ్య పెట్టి ప్రజలను మోసం చేసిందని ఈ సందర్భంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి పేదల అభివృద్ధికి ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి పొంగులేటి శ్రీనివాస్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు రామ సహాయం



నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, స్థానిక సర్పంచ్ పుల్లూరి యాకమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ గెలుపుకోసం బూత్ కమిటీలు శ్రమించాలి

..8న జరిగే నామినేషన్ కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలి .. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా

**పాల్వంచ, నవంబర్ 3(మనం న్యూస్):** సిపిఐ గెలుపుకోసం బూత్ కమిటీలు సభ్యులు అనునిత్యం శ్రమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. పాల్వంచ సిపిఐ కార్యాలయం, చంద్ర రాజేశ్వర్రావు భవన్లో శుక్రవారం జరిగిన పాల్వంచ మండల, పట్టణ బూత్ కమిటీల సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిదిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి జనాదరణకు కొదువ లేదని, అనునిత్యం ప్రజల పక్షాన వారి గొంతుకను విపిస్తున్న ఫలితంగానే కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు సిపిఐని బలపరుస్తున్నారని, సిపిఐ నిర్వహించిన ప్రజా పోరాటాలే ఎర్ర జెండాను గెలిపిస్తాయని స్పష్టం చేశారు. మాయ మాటలతో మభ్యపెట్టే కేసీఆర్ ను, బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఈ పథకాలన్ని దగాకోరు పథకాలుగా మారాయన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, పాల్వంచ మండల, పట్టణ కార్యదర్శులు వీసంశెట్టి





.పూర్ణచందర్రావు, అడుసుమిల్లి .సాయిబాబు, బండి నాగేశ్వర్రావు, గుండాల నాగరాజు, అన్నారపు వెంకటేశ్వర్లు,శనగరపు శ్రీనివాస్. నరహరి నాగేశ్వరరావు.వనపర్ల జకరయ్య తదతరులు పాల్గొన్నారు.

## టీజేయస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి సమావేశం

**పాల్వంచ, నవంబర్ 3(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం దేవగిరి కాలనీ లో శుక్రవారం తెలంగాణ జన సమితి జిల్లా స్థాయి సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధ గా హాజరైన బరగడి దేవదానం మాట్లాడుతూ రాష్ట్ర కమిటి నిర్ణయం మేరకు తెలంగాణ లో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదింపుటకు కాంగ్రెస్ పార్టీ కి మద్దతు తెలుపుతూ గెలుపుకు సహకరించుటకు తీసుకున్న నిర్ణయాన్ని భేషరతుగా మద్దతు తెలుపుతున్నానని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో నిరుద్యోగ సమస్యతో పాటు మిగులు బడ్జెట్ లో వున్న రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత ఆయనకే చెందుతుందని విమర్శించారు.టీజేయస్ కార్యకర్తలు బీ.జే.యస్ ప్రభుత్వాన్ని గద్దెదింపుటకు శక్తి వంచన లేకుండా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకుల నబీసాహెబ్, అశ్వారావుపేట నియోజకవర్గం నుండి సిద్దుల నాగేశ్వర్ రావు,ఇల్లందు నియోజకవర్గం నుండి షేక్ గౌస్,గుండేటి



శివ,పినపాక నియోజకవర్గం నుండి కేశవపట్ల లక్ష్మి, భద్రాచలం నియోజకవర్గం నుండి పిప్పాళ శ్రీను,లీగల్ సెల్ అడ్వైజర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీలు రవిచంద్ర, నాగేశ్వరరావులు సభాస్థలి పరిశీలన

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 3 (మనం ప్రతినిధి):** ఈ నెల ఐదవ తేదీన కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ'జరుగుతుంది. ఈ సభలో బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే ఈ సభ నిర్వహణ, ఏర్పాట్లను శుక్రవారం మధ్యాహ్నం ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, పినపాక, అశ్వారావుపేట నియోజకవర్గాల ఎన్నికల ఇంఛార్జిలు కోనేరు సత్యనారాయణ, ఉప్పల వెంకటరమణలతో కలిసి పరిశీలించారు, పర్యవేక్షించారు.ఏర్పాట్లలో నిమగ్నమైన వారికి ఎంపీలు రవిచంద్ర, నాగేశ్వరరావులు పలు సూచనలు చేశారు, సలహాలిచ్చారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**పాల్వంచ, నవంబర్ 3(మనం న్యూస్):** మున్సిపల్ పరిధి శ్రీనివాసనగర్ మొర్రేడు నదీ పరివాహక ప్రాంతంనుండి అక్రమంగా ట్రాక్టర్ పై అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను రెవిన్యూ యంత్రాంగం సీజ్ చేసింది. శుక్రవారం మొర్రేడు నది నుండి ఇసుక అక్రమంగా తరలు తున్నట్లు రెవిన్యూ అధికారులకు



ముందస్తు సమాచారం అందింది. పట్టణ రెవిన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్ ట్రాక్టర్ పై అక్రమంగా ఇసుక రవణా జరగడాన్ని గుర్తించారు. ట్రాక్టర్ ను స్వాదీనం చేసుకుని, తహసీల్ కార్యాలయం కు తరలించారు.

## సత్తుపల్లికి చెందిన జి వీరారెడ్డికి డాక్టరేట్ ప్రదానం

**సత్తుపల్లి నవంబర్ 02(మనం న్యూస్):** జేవియర్ ప్రభుత్వ కళాశాల కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్ అధ్యాపకునిగా విధులను నిర్వహిస్తున్న గొర్ల వీరారెడ్డి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి కి చెందిన ఎ. చెన్నారెడ్డి, చెన్న కుమారి కుమారుడు ఎ. వీరారెడ్డి కు మధ్యప్రదేశ్ ఛత్తాపూర్ జిల్లా శ్రీకృష్ణ విశ్వవిద్యాలయం నుండి కంప్యూటర్స్ విభాగంలో 'ప్రీ ప్రాసెసింగ్ అండ్ పోస్ట్ ప్రాసెసింగ్ డాటా మైనింగ్ అండ్ మైన్టైన్ ప్రైవసీ యూసింగ్ ఏ లిమిటేషన్ మెజర్ అల్గారిథామ్ ఆన్ వేరియస్ డిసిజెస్ డేటా సెట్స్' అనే అంశం మీద డా. ఆశిష్



బైస్వార్, శ్రీకృష్ణ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణ లో చేసిన పరిశోధనకు గాను పీహెచ్డీ డిగ్రీ ప్రధానం చేయడం జరిగింది. గత 22 సంవత్సరాల నుండి పలు డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకునిగా పనిచేస్తూ ప్రస్తుతం జెవిఆర్ ప్రభుత్వ కళాశాల, సత్తుపల్లి నందు కంప్యూటర్ సైన్స్ అప్లికేషన్స్ విభాగంలో అధ్యాపకుడిగా పని చేయుచున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, కళాశాల ప్రిన్సిపల్ , అధ్యాపకుల సహకారంతోనే సాధ్యపడిందని తెలిపినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ృట. ఓ. విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఒకవైపు అధ్యాపకునిగా బాధ్యతలు నిర్వర్థిస్తూనే, మరోవైపు పట్టుదలతో కృషి చేసి పరిశోధనలో రాణించడం అభినందనీయం అని ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఐఖఅఇ కో–ఆర్డినేటర్ ్క. రామచంద్ర రావు, అధ్యాపక బృందం, విద్యార్థులు అభినందించారు....

## చెరువులో పడి వ్యక్తి మృతి...

### పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు..



**కరకగూడెం నవంబర్ 3 (మనం న్యూస్):** మండల పరిధిలోని పద్మాపురం గ్రామానికి చెందిన సోలం నాగయ్య (58)సం,, ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. కుటుంబ సభ్యుల స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి సోలం నాగయ్య రోజువారీగా గేదెలు కాసుకుంటు ప్రమాదశాత్తు సాయంత్రం సమయంలో చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల.సోమయ్య చెరువు వద్దకు వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టిమల్ల.ప్రవీణ్,గుర్రం. లాలు,రామకృష్ణ, సోలం.సర్వేస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్న పార్టీలు

**..అధికారులు ప్రలోభాలకు స్వేచ్ఛనిస్తున్నారు ...వ్యవసాయ మార్కెట్ వద్ద ఉన్న తనిఖీ కేంద్రాన్ని ఎత్తివేయాలి!**
**– విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు**



**ఖమ్మం, నవంబర్ 44(మనం న్యూస్):** జిల్లాలో అధికారులు, పార్టీలు యదేచ్ఛగా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్న, ఎన్నికల అధికారులు మాత్రం వారిని పట్టించుకోకుండా స్వేచ్ఛగా వదిలివేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. శుక్రవారం ఖమ్మం లోని సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో రెండు నెలల నుండి అధికారపక్షం ప్రధాన ప్రతిపక్షాల మధ్య ప్రజలు నాయకులను వివిధ పార్టీల ప్రతినిధులను లక్షల తో కొనుగోలు చేయటం రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఖమ్మం జిల్లాలోని జరుగుతుందని అన్నారు. ఉదయం ఒక పార్టీలో చేరిన వారు సాయంత్రం మరో పార్టీలోకి చేరుతున్నారని ఇలా మూడుసార్లు మారిన వాళ్లు కూడా ఉన్నారని కొంతమంది ఒత్తిళ్లకు గురై పార్టీలు మారుతున్నారని, బలవంతంగా మారుతున్నారని అంటున్నారని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేవని బారసారాలు నడుస్తున్నాయని ఒక కార్పొరేటర్ 25 నుంచి 35 లక్షలు బేరాలు నడుస్తున్నాయని ఉన్న పార్టీలో నుంచి మరో పార్టీకి పోతే 25 లక్షలు తిరిగి అదే పార్టీలోకి వస్తే 35 లక్షలు ఇంత ఓపెన్ గా బేరసారాలు జరుగుతుంటే ఎన్నికల అధికారులు నిఘా వ్యవస్థ నిఘా బెట్టేయమని, ఇంటిలిజెన్స్ వర్గాలు ఇలా అన్ని పని చేస్తున్న ఇవన్నీ యదేచ్ఛగా జరుగుతున్నాయని అన్నారు ఎన్నికల నిబంధనలు పార్టీలు బాహాటంగానే ఉల్లంఘించి నాయకులను కొంటున్నట్టు అమ్ముతున్నట్టు ఓపెన్గానే జరుగుతున్న నిఘావర్గాలు ఇన్ని జరుగుతున్న ఎక్కడా కూడా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని వచ్చిన అధికారులు ప్రలోభాలకు స్వేచ్ఛని ఇస్తున్నారని, కొనుగోళ్ల అమ్మకాలు స్వేచ్ఛగా జరుగుతున్నాయి తప్ప, ప్రజాస్వామ్యం స్వేచ్ఛగా జరగడం లేదని అభిప్రాయపడుతున్నామన్నారు.దీన్ని నియంత్రణచాల్సిన అవసరం ఉందని అధికారులు అనుకుంటే వారిని పట్టుకోవచ్చని కానీ వదిలేశారన అన్నారు. ఇన్ని జరుగుతున్న అధికారులు అరికట్టడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అధికారులు ఎన్నికల నిబంధనల పేరుతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు సామాన్యులు తమ అవసరాల కోసం డబ్బులు తీసుకుంటే వేరే దగ్గర నుంచి డబ్బులు తీసుకొచ్చిన అధికారులు పట్టుకొని సీజ్ చేస్తున్నారని అన్నారు ఇప్పటివరకు కోట్ల రూపాయలు సీజ్ చేశారని పేర్కొన్నారు. ఈ కోట్ల రూపాయల్లో ఒక్క రూపాయి కూడా ఎన్నికలకు సంబంధించిన డబ్బులు కావని ఇవన్నీ ప్రజలు, వ్యాపారులు, రైతులు తమ అవసరాల కోసం లావాదేవీలు జరుపుకున్న డబ్బులు తప్ప వీటిని మాత్రమే అధికారులు పట్టుకుంటున్నారు ఖమ్మం మార్కెట్లో దీనిపై గురువారం ఆందోళన కూడా జరిగిందని తెలిపారు. జిల్లాలో ఓటర్లకు పంచడానికి మద్యాన్ని నిలువలు భారీగా ఉన్నాయని, ఇప్పటికే ప్రచారాలకు తిరిగేవారికి మద్యం సరఫరా చేస్తున్నారని అంతేకాకుండా ఇంకా నిలువలు ఉంచారని దీనిపై ఎక్సైజ్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికే డబ్బులు పంచడానికి జిల్లా వ్యాప్తంగా ఒక్కొక్క నియోజకవర్గానికి 50 కోట్ల రూపాయలు నియోజకవర్గాల్లో చేరుకున్నాయని తెలిపారు దీనిపై అధికారులు నిఘా పెడితే ఆ డబ్బులు దొరికే అవకాశం ఉందని పేర్కొన్నారు ఈ ఎన్నికల్లో ఓట్లు ప్రజాస్వామ్య బద్ధంగా స్వేచ్ఛంగా జరగాలంటే అరుణ్ నిల్వవించిన డబ్బులను పట్టుకుంటే స్వేచ్ఛాయితంగా ఎన్నికలు జరుగుతాయి అన్నారు. సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే బదులు ఇలాంటి డబ్బులు పట్టుకుంటే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఎన్నికల్లో ప్రలోభాలు అక్రమాలు జరగకుండా ఉంటాయని స్వేచ్ఛాయితంగా ఎన్నికలు జరుగుతాయని కోరుతున్నామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు ,నవీన్ రెడ్డి ,ఖమ్మం అర్బన్ నాయకులు యస్.కె.మీరా,ఖమ్మం త్రీటౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# అసంఘటితరంగా కార్మికులకు న్యాయం చేసే సత్తా కాంగ్రెస్ కు మాత్రమే ఉంది

**ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో 70 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక**



**ఖమ్మం, నవంబర్ 3(మనం న్యూస్):** అసంఘటిత రంగ కార్మికులకు న్యాయం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం కొత్తూరు గ్రామంలో మండలంలోని పలు రైస్ మిల్లులకు చెందిన 70 మంది హమాలి కార్మికులు వారి కుటుంబాలతో కలిసి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా ప్రసాద్ రెడ్డి వాళ్లందరికీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి ప్రసాద్ రెడ్డి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే మీద నివు కప్పిన నిప్పుల వ్యతిరేకత విస్తరించిందని.. నాలుగేళ్లుగా లేని అభివృద్ధి ఈరోజు కాగితాలు, జీవోల రూపంలో చూపించి మళ్లీ గెలిచేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని విమర్శిచారు. అసంఘటితరంగ కార్మికులకు పొంగులేటి శీనన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని నమ్మకాన్ని వెలిబుచారు. కొత్తూరు సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరు భద్రయ్య, చెరువు స్వర్ణ, వెన్నపూసల సీతారాములు, మైస శంకర్, కుక్కల హనుమంతరావు, మామిడి వెంకన్న, మల్లికార్జున్, ఎంపీటీసీ బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్ హయాంలో విద్యారంగం నిర్వీర్యం ప్రభుత్వ జూనియర్ కళాశాల




**నేలకొండపల్లి, నవంబర్ 3(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో విద్యారంగం నిర్వీర్యమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కళాశాల అధ్యక్ష కార్యదర్శులుగా గణేష్, పవన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గరల్స్ కమిటీ కన్వీనర్ గా ప్రసన్నతో పాటు 21 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ముఖ్యమంత్రి అనేక హామీలు ఇచ్చిన నేటికీ ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెడుతున్నట్లు హామీ ఇచ్చిన నేటికీ అమలు చేయడం లేదన్నారు. ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో సరైన విద్యాబోధన జరగక విద్యార్థుల సామర్థ్యాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు బోడ వెంకట్, ఇరుకు శ్రీను, గణేష్, టజు మొలాన్, నాగరాజు, కే మహేష్, యాకూబ్, షేక్ డేవిడ్ రాజ్, షేక్ మౌలాన్, శిరీష పావని, స్వాతి, రేష్మ, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



**ఖమ్మం, నవంబర్ 3(మనం న్యూస్):** తెలంగాణలోనే కాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా అనేకసార్లు పనిచేసి, ఎంతో అనుభవం ఉన్న రాజకీయ నాయకుడిగా, గోదావరిపై కరకట్ట, నక్సల్స్ ప్రాబల్యం ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాంతంలో సైతం రోడ్ల నిర్మాణం, ఖమ్మంలో ప్రకాష్ నగర్ బ్రిడ్జి, బైపాస్ రోడ్డు నిర్మాణం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ని గెలిపించాల్సిందిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈరోజు ఖమ్మం నగరంలోని 14వ డివిజన్ మధురానగర్ రోడ్ నెంబర్ 3 లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ హస్తం గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణ ప్రాంతం చాలా వెనుకబడి ఉన్నదని, తుమ్మల భరోసాతో, తుమ్మల ఇచ్చిన ధైర్యంతో ఆంధ్ర వాళ్ళు ఇక్కడే స్థిరపడి ఉద్యోగాలు వ్యాపారాలు చేస్తున్నారు. అంతేకాకుండా పట్టణ మౌలిక సదుపాయాలని ఎప్పటికప్పుడు అభివృద్ధి చేయడం ద్వారా ఈనాడు నగరంగా రూపుదిద్దుకున్నది. ఇప్పుడు కనిపించే అభివృద్ధి తుమ్మల హయాంలోనే జరిగిందని, ప్రతి ఒక్కరూ అభివృద్ధికి పాటుపడే తుమ్మల నాగేశ్వరరావు ని గెలిపించాల్సిందిగా ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం నాయకులు గుమ్మ రోశయ్య, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, మూడు ముంతల గంగరాజు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, బొమ్మిడి శ్రీనివాస్, నరసింహారావు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల కరపత్రం ఆవిష్కరణ



**ఖమ్మం, నవంబర్ 3(మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ప్రచరణ నిమిత్తం కరపపత్రాన్ని స్థానిక తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కార్యాలయంలో డాక్టర్ కెవి కృష్ణారావు నాయకత్వంలోఆవిష్కరించడం జరగింది. ఈ సంధర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పార్టీల మేనిఫెస్టోలలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ఉద్యమకారుల పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించి ప్రతి తెలంగాణ ఉద్యమకారులకు 250 చ,, గజాలు ప్రకటించింది, దీన్ని ఉద్యమకారులుగా స్వాగతిస్తున్నాము . తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధి అని, ఆమెకు కృతజ్ఞత భావంతో రిటర్న్ గిఫ్టుగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టాలని ఉద్యమకారులు కాంక్షిస్తూన్నారని తెలిపారు. రెండు సార్లు కెసిఆర్ అధికారాన్ని కట్టబెట్టినా తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ విస్మరించారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కోసం ప్రతిపౌరుడు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, ఉద్యమకారులు : షేక్ మస్తాన్,కామ ప్రభాకర్,ఐ. నరసింహరావు, నాగులమీరా, ప్రణయ్,సాయి తదితరులు పాల్గోన్నారు.

# కెరియర్ గైడెన్స్ పై యస్.బి.ఐ.టి. లో అవగాహన



**ఖమ్మం, నవంబర్ 3 (మనం న్యూస్):** స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ప్రముఖ శిక్షణా సంస్థ టాస్క్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బి. బాలు ప్రవరాఖ్య అతిథిగా హాజరై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో వృద్ధి చెందాలంటే అందమైన భాష ఉండాలని దీనికి భావం తోడైతే భవిష్యత్తు ఉంటుందన్నారు. దీనిలో బాగంగా పరిశ్రమలలో ఉద్యోగాల కోసం ఎల తయారుకావాలో, వారిలో ఉన్న వ్యాపార నైపుణ్యాలు, సామాజిక ఆవిష్కరణలు, ఉద్యోగ కల్పన, సమగ్ర జీవితాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకొని వృద్ధిలోకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా జె. రవీంద్రబాబు, డాక్టర్ యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.లు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానం పెనుభూతం

### కట్టుకున్న వాడే కాల యముడు

### భార్యను కడతేర్చిన భర్త



**మణుగూరు, నవంబర్ 3 (మనం న్యూస్) :** అనుమానం ఫెనుభూతమైంది. కట్టుకున్నవాడే కాలయముడయ్యాడు. అనుమానంతో భార్యను గొడ్డలితో నరికి చంపిన దారుణమైన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలోని సమితి సింగారం గ్రామంలో శుక్రవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సమితి సింగారం గ్రామనికి చెందిన గట్టికోప్పుల రాములు, భార్య మంగతాయరు మధ్య తరచూ కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి కూడ వీరి మధ్య గొడవ జరిగింది. దీంతో ఆగ్రహానికి గురైన రాములు శుక్రవారం ఉదయం భార్య మంగతాయరును గొడ్డలితో నరికి హతమార్చాడు. తరువాత తన భార్యను తానే హత్యచేసానని మణుగూరు పోలీసు స్టేషనులో నిందితుడు లొంగిపోయాడు. సమాచారం తెలుసుకున్న మణుగూరు సీఐ రమకాంత్, ఎస్ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకోని పరిశీలించారు. కేసునమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ హత్య మణుగూరులో సంచలనం రేపింది.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు

### సాదరంగా ఆహ్వానించిన జడ్పిటిసి ఇర్పా శాంత



**చర్ల, నవంబర్ 3(మనం న్యూస్ ):** ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ లో అసెంబ్లీ ఎన్నికల ఇంటింటి ప్రచార భాగంలో సున్నంగుంపు 32 కుటుంబాలు బోధినెల్లి నుండి 50 కుటుంబాలు చింతగుప్ప నుండి 10 కుటుంబాలు సున్నం గుంపు నుండి 30 కుటుంబాలు ఆర్. కొత్తగూడెం నుండి 25 కుటుంబాలు చీమలమర్రి మురళీ, జడ్పిటిసి ఇర్పా శాంత, అల్లి సాగర్, నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో లోని హామీలను తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మహాలక్ష్మి మహిళలకు ప్రతినెల రూ.2500 అలాగే 500 రూ. లకే గ్యాస్ సిలిండర్ ఆర్టీసి బస్సు నందు ఉచిత ప్రయాణం,రైతు భరోసా ప్రతి ఏటా రైతులకు కౌలు రైతులకు ఏకరనికి రూ.15000 వ్యవసాయ కూలీలకు 12000, ప్రతి వరి పంటలకు 500 బోనస్, గృహ జ్యోతి ప్రతి కుటుంబానికీ 200యూనిట్స్ ఉచిత %జ% కార్డ్, చేయూత నెలకు 4000 రూ. 10లక్షల రాజీవ్ గాంధీ ఆరోగ్య శ్రీ భీమా, గురించీ ప్రకటించడం జరిగిందని వచ్చే ఎన్నికల్లో నవంబర్ 30 తేదీన హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## రేగా గెలుపే లక్ష్యం

### ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి



**ఆళ్లపల్లి, నవంబర్ 3 (మనం న్యూస్) :** రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామపంచాయతీలో నీ సింగారం గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని ప్రతి గ్రామాన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు అమలు అవుతున్నాయని రాబోయే ఎన్నికలలో రేగ కాంతారావు ని ఎమ్మెల్యేగా గెలిపించలని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి రేగ కాంతారావు తోనే సాధ్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరేడ్ల ప్రవీణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యక్తి బలవన్మరణానికి యత్నం



**ఆళ్ళపల్లి, నవంబర్ 3 (మనం న్యూస్) :** క్రిమి సంహారక మందు తాగి వ్యక్తి బలవన్మరణానికి యత్నించిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని రాఘవాపురం గ్రామానికి చెందిన గొగ్గెల చంద్రశేఖర్ అనే వ్యక్తి గడ్డి మందు తాగాడు, విషయం తెలుసుకున్న అతడి కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా అతనికి వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది. పురుగుల మందు ఎక్కువగా తాగడంతో చంద్రశేఖర్ కు వాంతులు, విరోచనాలు అవుతున్నాయని, అతని ఆరోగ్య పరిస్థితి ఒక రోజు గడిస్తే గానీ చెప్పలేమని అక్కడి వైద్యులు తెలిపారు. ఏ కారణాల వలన పురుగుల మందు తాగాడో అన్న విషయం తెలియాల్సి ఉంది.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా... తెల్లం

### మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో పర్యటన

### తెల్లం పర్యటనలో భారీగా చేరికలు

### కాంగ్రెస్ అభ్యర్థి చేసిన అభివృద్ధి శూన్యం



**చర్ల, నవంబర్ 3(మనం న్యూస్ ):** ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఏజెన్సీ మారుమూల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన డాక్టర్ తెల్లం వెంకట్రావు. శుక్రవారం చర్ల మండలంలోని మారుమూల ఏజెన్సీ గ్రామాలైన తిప్పాపురం, ఉయ్యాల మడుగు, పెద్ద మెడిసిలేరు, చిన్న మిడిసి లేరు, అంజనాపురం, శివలింగాపురం, వివిధ గ్రామాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆదివాసి గ్రామస్తులు తమ సమస్యలను తెల్లం దృష్టికి తీసుకుని వెళ్లారు. మారుమూల గ్రామాల్లో ఈరోజుకి సరైన రోడ్డు మార్గాలు లేవని గ్రామాల్లో ఎవరికైనా సుస్తి చేస్తే జెడ్డి కట్టి ప్రధాన రహదారి వరకు మోసుకొని వెళ్లే పరిస్థితికి నేటికీ ఉందని గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలను తెల్లం కు వివరించారు. ఒక గిరిజనుడిగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసని రానున్న ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గెలిచిన అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా సాగునీరు కోసం తాలిపేరు డ్యాం బ్యాక్ వాటర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మంజూరు అయ్యేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. పర్యటించిన ప్రతిచోట గ్రామస్తులతో మాట్లాడి వారికి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాను గెలిచిన అనంతరం ప్రభుత్వం దృష్టికి



తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మహిళలకు సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మూడు వేల పెన్షన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పింఛన్లు కూడా పెరుగుతాయని చెప్పారు. పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన వాటిని వివరించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. అనంతరం శివలింగాపురం గ్రామంలో సిపిఎం పార్టీకి చెందిన దాదాపు 100 కుటుంబాలు తెల్లం సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన తెల్లం ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ముచ్చటగా మూడవసారి హ్యాట్రిక్ కొట్టేది బిఆర్ఎస్ పార్టీయే అని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు సోయం రాజారావు, పోలిన లంక రాజు, సీనియర్ నాయకులు పరుచూరి ప్రేమ్ చంద్, డివిజన్ నాయకులు మానే రామకృష్ణ, చర్ల ఎంపిపి కోదండ రామయ్య, సత్యనారాయణపురం పిఎస్సిఎస్ చైర్మన్ శ్రీనివాసరాజు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కొసరాజు రాజా , చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, సీనియర్ నాయకులు బండి వేణు, ఎస్ డి అజీజ్, దొడ్డి తాతారావు, బోళ్ల వినోద్, తడికల బుల్లబ్బాయి, రావుల కిషోర్,కుప్పల నిరంజన్ పాల్గొన్నారు



## ఏజెన్సీలో మెచ్చా ప్రచార హోరు..

**దమ్మపేట, నవంబర్ 3(మనం న్యూస్):** అశ్వారావుపేట బి ఆర్ యస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు ఏజెన్సీలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయనతో నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని మద్దిరావమ్మ సెంటర్లో పలువురు ఇతర పార్టీలకు చెందిన నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అక్కడ స్థానికులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి ఎమ్మెల్యే జాతర సందర్భంగా ఆడి పాడి సందడి చేశారు. అనంతరం ఎమ్మెల్యే అక్కడ నుండి రామన్నగూడెం, అనంతారం, గాండ్లగూడెం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రచారంలో ఆకర్షితులైన ప్రజలు తమకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మళ్లీ మీరే ఎమ్మెల్యేగా గెలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.





## నోడల్ అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలి: వి.పి. గౌతమ్

**ఖమ్మం, నవంబర్ 3(మనం న్యూస్):** నోడల్ అధికారులు, తమకు కేటాయించిన విధులు సమర్ధవంతంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల వివిధ విభాగాల నోడల్ అధికారులతో, జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు అత్యంత కీలకమయినవని, ఏ దశలోనూ అలక్ష్యం చేయకుండా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల సామాగ్రి సేకరణకు సంబంధించి, పోలింగ్ సామాగ్రి వచ్చినట్లు ఆయన అన్నారు. పోలింగ్ సిబ్బంది కి సంక్షేమ కిట్లు సమకూర్చాలన్నారు. రవాణాకు సంబంధించి అవసరం ఉన్న మేరకు ఫిట్నెస్ ఉన్న వాహనాలు సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా ప్రతి పంచాయితీ కార్యదర్శి చే కనీసం 50 మందితో సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేయించాలన్నారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం గోడౌన్స్, ఫంక్షన్ హాళ్లు, వేర్ హౌజ్ లను తనిఖీలు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఎన్నికల నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మనం

# మహబూబాబాద్

## ఎన్నికలకు సర్వత్రా సంసిద్ధం : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్ నవంబర్ 3(మనం ప్రతినిధి):** ఎన్నికలకు సర్వత్రా సంసిద్ధం గా ఉన్నామని నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలుపెట్టడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలోని మీడియా సెంటర్లో డి పి ఆర్ ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాతికేయల సమావేశంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నామని ఎన్నికలను పారదర్శకత, జవాబుదారితనం తో నిర్వహిస్తామన్నారు.నేటి నుండి అనగా మూడో తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ నిర్వహిస్తున్నామని ప్రభుత్వ సెలవల్లో నామినేషన్లు ప్రక్రియ ఉండదన్నారు.జిల్లాలో నాలుగు లక్షల 67 వేల మంది ఓటర్లు ఉన్నట్లు ఓటర్లకు అనుకూలంగా 539 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అక్టోబర్ 31 వరకు మదర్ ఓటర్ రోల్ పూర్తయినట్లు చెప్పారు ఈనెల 10వ తారీఖు వరకు సప్లమెంటరీ రోల్ పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి కూడా మొదటి విడతగా అక్టోబర్ 31వ తేదీన నవంబర్ 1వ తేదీన రెండు రోజులు ఎన్నికల పోలింగ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని సుమారు 1003 ప్రొసైడింగ్ అధికారులు, మరో వెయ్యి మూడు సహాయ ప్రొసైడింగ్ అధికారులకు మొత్తంగా 773 పోలింగ్ స్టేషన్ల కు గాను 2006 మందికి మొదటిగా రాండమైజేషన్ పూర్తిచేసుకోవటం జరిగిందని ఈనెల 15 తర్వాత రెండవ రాండమైజేషన్ పూర్తి చేస్తామన్నారు.పోలింగ్ కేంద్రాలకు రాలేక ఓటు వేయలేని పరిస్థితి లో ఉన్న దివ్యాంగులు తోపాటు 80 సంవత్సరములు దాటిన వృద్ధులకు కూడా ఇంటి నుండే ఓటు హక్కు కల్పించేందుకు 18,900 మందికి 12 డి ఫారం ను అందించామన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా 7 ఎస్ ఎస్ టి టీములను ప్రతి నియోజకవర్గంలో 24/7 విధులు నిర్వహించేందుకు సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు .వాహనాలకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని జిపిఎస్ కు లింక్ చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలియజేశారు ఎన్నికల నిబంధనలను తప్పక పాటించాలన్నారు.సి విజిల్ యాప్ ద్వారా 29 ఫిర్యాదులు స్వీకరించి




18 పరిష్కరించామని 11 ఫిర్యాదులు తగిన ఆధారాలు లేకపోవడంతో తొలగించడం జరిగిందన్నారు 18 ఫిర్యాదులలో 8 ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు.నవంబర్ 30వ తేదీ ఐదు గంటలకు ముందుగా 48 గంటలు అనగా 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి ప్రచారాన్ని నిలుపుదల చేయాలన్నారు. లేనిచో ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.డోర్నకల్ 89 మహబూబాబాద్ 84 శాతాలతో గతంలో ఓటింగ్ నమోదు కాగా జిల్లాలో 86% ఓటింగ్ నమోదై ఉందన్నారు. పట్టణ ప్రాంతంలో తక్కువగా నమోదు కావడం గ్రామీణ ప్రాంతంలో ఎక్కువగా పోలింగ్ నమోదు అవ్వడం తగు కారణాలను కూడా విశ్లేషించడం జరిగిందన్నారు స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ఓటర్ నమోదుకు చర్యలు తీసుకున్నామని అదేవిధంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు కూడా చైతన్య పరుస్తామన్నారు. జిల్లాలో (వనరల బుల్) సమస్యాత్మకంగా ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని క్రిటికల్ పోలింగ్ స్టేషన్లకు తక్షణం చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలియజేశారు. ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీలో భాగంగా 87 వేల కార్డులకు గాను 69 వేలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 18 వేలకు సంబంధించి కార్డులు ప్రింట్ అవుతున్నాయని, వెంటనే పంపిణీ చేస్తామన్నారు. అనంతరం ఎన్నికల పోలింగ్ విధానాన్ని, ఓటర్ చైతన్యం కొరకు ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. పాత్రికేయులకు ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని తెలియజేసే బ్యాడ్జి లను పంపిణీ చేశారు. అదరపు కలెక్టర్ డేవిడ్ ఎం సి ఎం సి కమిటీ మోడల్ అధికారి సురేష్, పశుసంవర్ధక శాఖ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మిరప సస్యరక్షణ చర్యలపై అవగాహన

### -ఏఈఓ మురహరి దీక్షిత్ కుమార్...

**దంతాలపల్లి, నవంబర్03(మనంన్యూస్):** మండలంలోని పెద్ద ముప్పారం,వేములపల్లి గ్రామాల్లోని మిరప పంటలను పరిశీలించి సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖా ఏ ఈ ఓ దీక్షిత్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఈ పంటలో ఆకు ముడత తెగులు (జెమినీ వైరస్) ను గుర్తించడం జరిగింది. ఈ తెగులు సోకిన మొక్కలు ముడుచుకుపోయి ఉంటాయి మొక్కలు గిడసభారీ పోయి ఎదుదల క్షీణిస్తుంది. తొలి దశలో గుర్తించి సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని అన్నారు, ముందుగా వైరస్ ను వ్యాప్తి చెందించే క్రిముల స్థావరాలు అయిన కలుపు మొక్కలను పీకి శుభ్రంగా ఉంచుకోవాలని. తొలి దశలో వైరస్ లక్షణాలు గల మొక్కలను గుర్తించి నాశనం చేయాలని తెలియ జేశారు.అనంతరం పంటలలో ఆకుముడత కనిపించిన వెంటనే వేప నూనె (1500 పిపిఎం) 5 యమ్ యల్ కల్పి పిచికారీ చేయాలి. జెమినీ వైరస్ ను వ్యాప్తి చేసే తెల్ల దోమల నివారణకు పంటలో పసుపు రంగు జిగురు అట్టాలు మరియు నీలి రంగు జిగురు అట్టలు ఎకరానికి 30నుంచి40 వరకు



పెట్టాలి.మొక్క దృఢంగా పెరగడానికి పై పాటగా పొటాషియం నైట్రేటు,13-0-45 లేదా 19-19-19 వంటి పోషకాలను మొక్క వయసు ఆధారంగా 5 నుంచి 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు,రసం పీల్చే పురుగులైన తెల్ల దోమ నివారణకు 5 శాతం వేప గింజల కషాయం మరియు సస్యరక్షణ మందులైన ఫైరీప్రోక్సిపెన్ లేదా పెన్ప్రొత్రిన్ 0.34 యం ఎల్ లీటర్ నీటి కలిపి చేయాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్ మరియు రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటు వేయాలి...ఎమ్మెల్యే హరిప్రియ

**మహబూబాబాద్ నవంబర్ 3(మనం న్యూస్):-** ఐదు సంవత్సరాల క్రితం గార్ల మండలంలో జరిగిన అభివృద్ధిని ఈ ఐదు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే బానోతు హరిప్రియ కోరారు. శు క్రవారం గార్ల మండలం పరిధిలోని పలు గిరిజన గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.



పుల్లూరు, బిఆర్ఎం తండా, రాజు తండా, కోట్యా నాయక్ తండా, పోచారం గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె వాసులకు అండగా ఉండే పార్టీకి ఎన్నికలలో మద్దతు : సిపిఐ

**కురవి అక్టోబర్ 03 (మనం న్యూస్) :** ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి కాలనీ అభివృద్ధికి అండగా ఉండే పార్టీకి ఎన్నికలలో సిపిఐ మద్దతు ఉంటుందని పార్టీ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి



మండల కేంద్ర శివారులోని సిపిఐ భూ పోరాట వాసులతో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు , రేషన్ కార్డులను, 57 ఏళ్లకే పెన్షన్ ,ఇంటికో ఉద్యోగం లాంటి వాగ్దానా లను అటకెక్కించి ఎన్నికల వాగ్దానాలను మరిచి, అభివృద్ధి పేరిట దళితుల భూములను బలవంతంగా గుంజుకున్న కేసీఆర్ ప్రభుత్వానికి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.యువతకు ఉపాధి, పేదలకు సంక్షేమం, కార్మికుల హక్కులను కాపాడుతూ ,పారదర్శక పాలన అందిస్తూ పేదలు వేసుకున్న గుడిసెలను క్రమబద్ధీకరించి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరి చేస్తానన్న పార్టీలకే ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, కన్నే వెంకన్న, దైద నితిన్ ,కురాకుల వీరన్న ,గుట్టయ్య, కొప్పుల హేమలత, నక్క ఉమా , అచ్చమ్మ ,ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాలలో కేంద్ర బలగాల కవాత్

**గార్ల నవంబర్ 3(మనం న్యూస్):-** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆదేశాల మేరకు గార్ల బయ్యారం సిఐ బాబూరావు గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న ఆద్వర్యంలో శుక్రవారం గార్ల మండలంలోని పలు గ్రామాల పురవీధుల గుండా దాదాపు 40 మంది కేంద్ర బలగాల సిబ్బందితో కవాత్తు నిర్వహించారు. అనంతరం



వారు మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పురవీధులలో కవాత్తు నిర్వహించడం జరిగిందన్నారు.యువత ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులకు సహాయ సహకారాలను అందించాలని వారు కోరారు.ఈ కవాత్తులో సిఐ బాబారావు ఎస్ఐ వెంకన్నలతోపాటు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్యామ్, కానిస్టేబుల్ రామనర్సయ్య, శ్రీనివాస్, హోమ్ గార్డులు భద్రు, రాము బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**గార్ల నవంబర్ 3 (మనం న్యూస్):** టిబి రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని క్షయ వ్యాధి బారినపడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. గార్ల మండల కేంద్రంలో స్థానిక మంగపతి నగర్ లోని సబ్ సెంటర్ 3 పరిధిలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం టీబీ అవగాహన




కార్యక్రమం నిర్వహించారు.క్షయ వ్యాధి అనుమానిత 28 మందికి తెమడ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి టీవీ టెస్టింగ్ సెంటర్ కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హెచ్ఇఒ సక్కుబాయి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని టీబీ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సక్కుబాయితోపాటు సూపర్వైజర్లు రాధాకృష్ణ ,ఇస్మాయిల్ బేగ్, రాము జయరాం, ఎమ్ ఎల్ హెచ్ పి ఎస్ గోపి ,అనిలా ,ఏఎన్ఎం లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకుమార్‌ను పరామర్శించిన టియూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

**మరిపెడ నవంబర్04(మనం న్యూస్):** మరిపెడ మండలకేంద్రంలో జర్నలిస్ట్ శ్రీకుమార్ మాతృమూర్తి మూడు సీత(శాంతి) ఇటీవల అనారోగ్యంతో మరణించిగా... జిల్లా, మండల టియుడబ్ల్యూజే(ఐజేయు) నాయకులు, స్థానిక జర్నలిస్ట్ లతో కలిసి శ్రీకుమార్ ను వారి కుటుంబసభ్యులను ఓదార్చినారు.. సీతమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ వారివెంట జిల్లా బాధ్యులు అక్తర్ పాషా ,గంధసిరి రవి,జిన్నా లచ్చయ్య,మండల అధ్యక్షులు సత్తార్ పాషా,చందు ,రాజేష్,షానవాజ్, బోడ శ్రీను,బోడపట్ల వెంకన్న సురేష్ తదితరులు వున్నారు,



## ఘనంగా రథోత్సవం
### ...ఉత్సవ విగ్రహాలు గార్లకు తిరుగు ప్రయాణం

**గార్ల నవంబర్ 3(మనం న్యూస్):-** మర్రిగూడెం గ్రామంలో జరుగిన శ్రీ వేట వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ముగింపును పురస్కరించుకొని శుక్రవారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. మర్రిగూడెం నుండి గార్ల వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు ఉత్సవ విగ్రహాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆద్వర్యంలో గార్ల వ డిజే చప్పుల్లు మహిళల కోలాటాల సందడి నడుమ అట్టహాసంగా తరలించారు. ఈ కార్యక్రమంలో గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్,మర్రిగూడెం సర్పంచ్ భూక్య బుజ్జి, ఆలయ కమిటీ చైర్మన్ అమర్ చంద్, వైస్ చైర్మన్ బూడిద రాణి, ట్రెజరర్ రమేష్ ,ఆలయ కమిటీ సభ్యులు, టిడిడి ధర్మ ప్రచార కర్త రాములు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపురంలో కాంగ్రెస్ ఇంటింట ప్రచారం

**తొర్రూరు,నవంబర్3(మనం న్యూస్):** మండలంలోని వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మొగుళ్ళ లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి గుండాల వెంకన్న ల అధ్వర్యంలో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేపట్టి గడప గడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు జాన్సమ్మ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటిఇంటికి ప్రచారం చేస్తూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ అభ్యర్థిని యశస్వినీ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఉషా,మండల ఉపాధ్యక్షురాలు శీలం హరిత, గ్రామ మహిళ అధ్యక్షురాలు బొలగాని సోమలక్ష్మి, వార్డు సభ్యులు రాయి పెల్లి పద్మ నారాయణ, యూత్ అధ్యక్షుడు మద్దెల సురేష్ నాయకులు తోలుపునూరి వెంకన్న,బానోత్ హుస్సేన్,బానిత్ వెంకన్న, తోనుపునూరి రాజు, గుడిల శీను పాల్గొన్నారు.

# బిజెపిని గెలిపిస్తే ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేనే.....
## గార్లలో బిజెపి కార్యాలయం ప్రారంభించిన రవీంద్ర నాయక్

**గార్ల నవంబర్ 3(మనం న్యూస్):** రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గంలో బిజెపిని గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేనేనని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధరావత్ రవీంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని పెద్ద బజారులో బిజెపి మండల అద్యక్షుడు జస్వంత్ ఠాగూర్ ఆద్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గానికి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తనను ప్రకటించినందుకు కేంద్ర రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఎంతో మంది విద్యార్థుల బలిదానాలతో ఏర్పాటు చేసినటువంటి ఈ తెలంగాణలో దొరల పాలన పాలిస్తున్నటువంటి కేసీఆర్ తోనే నా పోటీ అని అన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో ఇప్పటికీ గెలిచి వేరే పార్టీలో మారి మాయమాటలు చెప్పే నాయకుల రోజులు చెల్లిపోయాయన్నారు. ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపై చూస్తున్నారని, మోడీ రాజ్యం డబుల్ ఇంజన్ సర్కార్ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారని అన్నారు. స్థానికంగా నేను లేనట్టు నాపై చేస్తున్న ఆరోపణలు తగదని, తాను తన రాజకీయ శేష జీవితం ఇల్లెందు నియోజకవర్గంలోనే గడుపుతానని ఆయన



అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయకర్త సోమ సుందర్ , నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ, రాష్ట్ర మైనార్టీ మోర్చ కార్యదర్శి రావుక విమల్ కుమార్ జెన్, నియోజకవర్గ కో కన్వీనర్ తోడేటి నాగరాజు, జిల్లా నాయకులు జంపాల శ్రీను ,అజ్మీర రాము ,నేలం నాగేంద్రబాబు ,మండల నాయకులు బుచ్చిబాబు ,దేవా ,వీరనాయక్ , భాస్కర్ ,కత్తి రాజేష్ ,ఎడ్ల రాజశేఖర్, నక్క శివకృష్ణ ,చిరంజీవి మహేష్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యూటర్న్ తీసుకున్న రెబల్ అభ్యర్థులు......
## స్టార్ క్యాంపెయినర్ గా మారతారనుకుంటే...ప్యాకేజీ స్టార్ గా మిగిలారు....
## పార్టీలో అసమ్మతి చల్లారినట్టేనా.....? : యూటర్న్ తీసుకోవడానికి కారణమేమిటి....!

**భద్రాచలం, నవంబర్ 3( మనం న్యూస్):** భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం లో రెబల్ అభ్యర్థులుగా పోటీ చేసేందుకు కొందరు అసమ్మతి నాయకులు ప్రయత్నించారు. మొదటినుంచి పార్టీలో ఉంటూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన తమను కాదని పార్టీ మారి, తిరిగి పార్టీలోకి వచ్చిన వ్యక్తికి పార్టీ టికెట్ ఇచ్చి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల కొందరు పార్టీ సీనియర్లు అసంతృప్తితో రగిలిపోయారు. మొదట్లో అధిష్టాన వర్గాన్ని కలిసి తమ ఆవేదనను వెల్లబుచ్చారు. తమకు జరిగిన అన్యాయం పట్ల తమ అనుచర వర్గంతో అనేక రహస్య సమావేశాలు నిర్వహించి, తమకు పార్టీలో జరిగిన అన్యాయానికి తమకు న్యాయం చేయాలని జిల్లా, రాష్ట్ర నాయకత్వాన్ని అసమ్మతి నేతలు మొరపెట్టుకున్నారు. అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి పట్ల మొగ్గు చూపడంతో అసమ్మతి నేతలు రెబల్ గా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. తమ కార్యకర్తలతో కూడా సమావేశాలు నిర్వహించి,ఎట్టి పరిస్థితుల్లో భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాల్సిందేనని,తమ కార్యకర్తలు కూడా పట్టుదలతో ఉండటంతో ఆ నాయకులు కూడా పోటీకి సిద్ధమయ్యారు. అసమ్మతి నాయకులు రెబల్ అభ్యర్థులుగా పోటీ చేస్తే, స్టార్ క్యాంపియన్లుగా మారుతారు అని ప్రజలు బలంగా విశ్వసించారు. రాజకీయాలు అంటేనే అలకలు ,బుజ్జగింపులు అనే



నానుడి ఉంది. ఆ విధంగానే అధిష్టానం రెబల్ గా పోటీ చేద్దాం అనుకున్న నాయకులను పిలిపించి వారికి తప్పకుండా న్యాయం చేస్తామని బుజ్జగించినట్లు తెలుస్తోంది. ,అందుకు ఫలితం కూడా ఉండే ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. స్టార్ట్ క్యాంపెయినర్ గా మారతారు అనుకున్న రెబల్ అభ్యర్థులు. ప్యాకేజీ స్టార్లుగా మారారని భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం లోని ప్రజలు భావిస్తున్నారు. అసలకే గత రెండు పర్యాయాలు ఎన్నికల్లో ఓటమిని చవిచూచిన పార్టీ, మరల ఎన్నికల్లో ఓడిపోతే మూడోసారి కూడా ఓటమి తప్పదని గ్రహించిన అధిష్టానం అసమ్మతి నేతలను బుజ్జగించినట్లుగా సమాచారం. ఈ విధంగా చూస్తే ఆ పార్టీలో అసమ్మతి చల్లారినట్టేనా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. అసమ్మతి నేతలను బుజ్జగించిన వైనాన్ని చూసిన మరికొందరు అధిష్టానం పై గుర్రుగా ఉన్నట్లు తెలిసింది. పార్టీపై ధిక్కార స్వరం వినిపించిన వారికే పార్టీ సానుకూలంగా వ్యవహరిస్తుందని, కష్టపడే తమలాంటి వారిని పార్టీ పట్టించుకోవడంలేదని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

# 5న మహానేత కేసీఆర్‌కు..
(మొదటి పేజీ తరువాయి)

మభ్య పెట్టేవారిని నమ్మొద్దని ప్రజలకు సూచించారు.ఇతర పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో వచ్చి తమ అదృష్టాన్ని పరీక్షించుకుని నియోజకవర్గం ముఖం చూడకుండా హైదరాబాద్ నగరానికే పరిమితమవుతారన్నారు.అందుకు భిన్నంగా తమ పార్టీ ఎమ్మెల్యేలు,అభ్యర్థులు ప్రతి నిత్యం ప్రజల మధ్యనే ఉంటారని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఈనెల 5వ తేదీ ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభను అంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి, అద్భుతమైన మేనిఫెస్టో ప్రకటించిన మహానేత చంద్రశేఖర రావు ను శాశ్వతంగా ముఖ్యమంత్రిగా ఉంచేందుకు కార్యకర్తలు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ఆశీర్వాద సభ లో అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగించేందుకు కొత్తగూడెం విచ్చేస్తున్న తెలంగాణ అభివృద్ధి ప్రధాత కేసీఆర్ అపూర్వ స్వాగతం పలుకుదామన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.గులాబీ శ్రేణులు, అభిమానులు శ్రేయోభిలాషులు, స్థానికులు, చుట్టుపక్కల ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిసభను దిగ్విజయం చేయాలని ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి చేశారు.కేసీఆర్ ను ప్రత్యక్షంగా చూసి, జనరంజకమైన ప్రసంగాన్ని వినేందుకు సుమారు 80 వేల మంది సభకు హాజరు కానున్నారని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు. సభికులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా అవసరమైన అన్ని ముందు




జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.అసెంబ్లీలో అందరి కంటే సీనియర్ సభ్యుడిగా ఉన్న వనమాకు ఇవే చిట్టచివరి ఎన్నికలని, నియోజకవర్గాన్ని 3 వేల కోట్లతో ప్రగతి పదంలో పరుగులు పెట్టించిన వెంకటేశ్వరరావు తెలిక మెజార్టీతో గెలిపించేందుకు కారు గుర్తుపై ఓటేసి ఘన విజయం చేకూర్చాల్సిందిగా ఎంపీ రవిచంద్ర ప్రజలను కోరారు.

# శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**- సి విజిల్ కు 96 పిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరించాం**
**- 1950 కాల్ సెంటర్కు 1174 పిర్యాదులు**
**- నిర్ణీత సమయంలోగా అన్నింటికి పరిష్కారం**
**-జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల**




**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 03,(మనం ప్రతినిధి):** శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ను కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల విడుదల చేశారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై ఎస్పీ డాక్టర్ వినీత్ తో కలిసి పాత్రికేయుల మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ నెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు నామినేషన్లు వేసేందుకు ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు కార్యాలయాల్లో ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నామినేషన్లు దాఖలు చేయుటకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు సమయం కేటాయించినట్లు చెప్పారు. 5వ తేదీ ప్రభుత్వ సెలవు కావడంతో నామినేషన్లు వేసేందుకు అవకాశం లేదని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గానికి కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయం నందు, అశ్వారావుపేటకు అశ్వారావుపేట తహసిల్దార్ కార్యాలయంలోను, ఇల్లందుకు ఇల్లందు తహసిల్దార్ కార్యాలయంలోను, పినపాకకు మణుగూరు తహసిల్దార్ కార్యాలయంలోను భద్రాచలంనకు భద్రాచలం ఆర్టీఓ కార్యాలయంలోను నామినేషన్లు స్వీకరిస్తారని చెప్పారు. ప్రతి రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో నామినేషన్లుకు సంబంధించి అన్ని ఫారాలు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. నామినేషన్లు ప్రక్రియపై అవగాహన కల్పనకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్కు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్లు దూరం వరకు ఎవరికి అనుమతి లేదని చెప్పారు. నామినేషన్ వేసేందుకు ఐదుగురికి అలాగే మూడు వాహనాలకు మాత్రమే అనుమతిస్తారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు ఎన్నికల సంఘం 40 లక్షల రూపాయలు వరకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, 13వ తేదీ పరిశీలన ఉంటుందని, తుది జాబితా 15వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. నవంబర్ 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉంటుందని చెప్పారు. నామినేషన్ ప్రక్రియకు వచ్చే వాహనాలు, ర్యాలీలు, ప్రచార మెటీరియల్ తదితర ఖర్చులను అభ్యర్థి యొక్క ఖర్చులకు జమచేస్తామని చెప్పారు. జిల్లాకు ఇద్దరు ఎక్స్పెండిచర్ అధికారులు గితేష్ కుమార్, సతీష్ చంద్రలను ఎన్నికల సంఘం నియమించిందని, జిల్లాలోని 1095 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 945094 మంది ఓటర్లున్నారని వారిలో 461315 మంది పురుషులు, 483741 మంది మహిళలు, 38 మంది ట్రాన్స్ జెండర్లు, 43 మంది యస్ఆర్ఐ ఓటర్లు, 731 మంది సర్వీసు ఓటర్లు, 14930 మంది దివ్యాంగులు, 18-19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లు 22096, 80 సంవత్సరాలు పైబడినవారు 13082 మంది ఉన్నట్లు చెప్పారు. సెప్టెంబర్ 20వ తేదీ నుండి అక్టోబర్ 31వ తేదీ వరకు 26693 మంది నూతన ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, వాటిలో ఇప్పటి వరకు 11473 దరఖాస్తులు ఆన్లైన్ చేశామని, మిగిలిన 15220 దరఖాస్తులు ఈ నెల 10వ తేదీలోగా ఆన్లైన్ పూర్తి చేస్తామని చెప్పారు. 288 తీవ్రవాద సమస్య ఉన్న పోలింగ్ కేంద్రాలు, 12 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలున్నాయని శాంతి బద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పోలింగ్ ప్రక్రియలో భాగస్వాములయ్యేందుకు 1095 మంది పిఓలను, 1095 మంది ఏపిఓలను, 1095 మంది ఓపిఓలను, రిజర్వులో 908 మంది మొత్తం 5288 జాబితా సిద్ధం చేసినట్లు చెప్పారు. పిఓ, ఏపిఓలకు మొదటి విడతశిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. 16 నోడల్ అధికారులు, 2174 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించు అధికారులకు, సిబ్బంది ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలకు 5 పోలింగ్ కేంద్రాలు, దివ్యాంగులకు 1, 5 ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు, 5 కేంద్రాలు యువతకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 80 సంవత్సరాలు పైబడిన వారికి, 40 శాతం వైకల్యం కలిగిన దివ్యాంగులకు ఇంటివద్ద నుండే ఫారం 12డి ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. సి విజిల్యప్కు 96 పిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరించినట్లు చెప్పారు. 1950 కాల్ సెంటర్కు 1174 పిర్యాదులు రాగా నిర్ణీత సమయంలోగా అన్నింటిని పరిష్కరించినట్లు చెప్పారు. వచ్చిన పిర్యాదుల్లో ఎక్కువశాతం నూతన ఓటరు నమోదు, ఎపికా కార్డులకు సంబంధించిన పిర్యాదులున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి నిబంధనలు ఉల్లంఘున జరిగినట్లయితే సి విజిల్, 1950 కంట్రోల్ రూములకు ఫోన్ చేయాలని చెప్పారు. 16 ఫ్లైయింగ్ స్కాడ్ టీములు, 15 చెక్ పోస్టులు, 21 వీడియో సర్వెలెన్సు టీములు, 5 వీడియో వ్యూయింగ్ టీములు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎస్పి డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తదుపరి నుండి ఇప్పటి వరకు 2,54,61,291 నగదు, 32,417 లీటర్ల మద్యం, 2059 కేజీల డ్రగ్స్, 2635 గ్రాముల వెండి, ఫ్రీ బీస్ సీజెడ్ ఐటెమ్స్ 5534 మొత్తం 4,81,70,963 విలువగలవి సీజ్ చేసినట్లు చెప్పారు. సీజ్ చేసినవాటిలో 92 కేసులకు సంబంధించి 191.15 లక్షలు విడుదల చేశామని, ఇంకనూ 6 కేసులకు సంబంధించి 18 లక్షలు విడుదల చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. 2018 ఎన్నికల్లో పోలింగ్ తక్కువగా జరిగినట్లు గుర్తించిన 164 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ శీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 5న కేసీఆర్ సభను జయప్రదం చేయాలి

**ఖమ్మం, నవంబర్ 4(మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా ఎన్నికల సమన్వయ కమిటి అధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ప్రెస్ మీట్ లో ఎన్నికల సమన్వయకర్త చైర్మన్ ఆర్జేసి కృష్ణ, కమిటీ సభ్యులు పల్లా రాజశేఖర్, ఆకుల మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, పులిపాటి ప్రసాద్, కృష్ణ చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ జెసి కృష్ణ మాట్లాడుతూ నెల 5వ తేదీ న ఖమ్మంలో భారీ స్థాయిలో సభ జరుగనుందన్నారు. రెండు సార్లు అనుకున్న ఫలితాలు జిల్లాలో రాకపోయినా సీఎం కేసీఆర్ గారు వేల కోట్ల నిధులను జిల్లాకు ఇచ్చారన్నారు. ఖమ్మం సమగ్రాభివృద్ధికి 3,500 కోట్లు నిధులు ఇచ్చిన సీఎం కేసీఆర్ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఇన్ని వేల కోట్లు నిధులు ఇచ్చిన సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలందరూ సభలో పాల్గొనాలని కోరారు. పాలేరు, ఇల్లందు, సత్తుపల్లిలో ఊహించదానికి కంటే పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఆయా సభ విజయవంతమయ్యాయని అన్నారు. గతంలో ఖమ్మం ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉంది. ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు, సౌకర్యాలు మంత్రి పువ్వాడ నేతృత్వంలో కల్పించారన్నారు. హైదరాబాద్ తో పోటీగా మంత్రి అజయ్ కుమార్ ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేశారని, చేసిన అభివృద్ధి మీ కళ్ళ ఎదుటే ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఐటీ పరిశ్రమ రంగంలో దేశంలోనే మేటిగా నిలిచిందని, సాంకేతిక రంగంలో యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించింద ˇన్నారు. ఖమ్మం రఘునాధపాలెం మండలంలో మౌలిక సదుపాయాలని కల్పించుకున్నాము. మండలంగా ఎర్పాటు చేసుకుని అన్ని సౌకర్యాలు కల్పించుకున్నామన్నారు. ఖమ్మం నగర అభివృద్ధికి సహకారాన్ని అందించచిన సీఎం కేసీఆర్ సభకు అందరు తరలిరావాలని కోరారు.

## ప్రజా ఆశీర్వాద సభా స్థలిని పరిశీలించిన పువ్వాడ

**ఖమ్మం, నవంబర్ 3(మనం న్యూస్):** ఈ నెల 5వ తేదీన ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానం నందు నిర్వహించనున్న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభా ఏర్పాట్లను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎంపీ నామా నాగేశ్వరరావు , ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయా ఏర్పాట్ల పనులను పరిశీలించారు. వేదిక, సీటింగ్, పార్కింగ్, సభకు వచ్చి వెళ్ళే మార్గం, ప్రజలు కిక్కిరిసిపోకుండా ఉండేందుకు విశాలమైన మార్గం తదితర అంశాలను నిర్వాహకులకు సూచించారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, తోపులాటలు లేకుండ తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందిని కోరారు. డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఆర్జెసి కృష్ణ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, అమరగాని వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం, పాలేరు ప్రజలు ఇంటికి పంపించినా మళ్ళీ పొర్లు దండాలు పెడుతున్నావ్...

## వొద్దని వెళ్ళగొట్టినా బుద్ధి రాలేదా... తుమ్మలపై మంత్రి పువ్వాడ వ్యాఖ్యలు



**ఖమ్మం, నవంబర్ 3(మనం న్యూస్)**: నిన్ను ఖమ్మం, పాలేరు ప్రజలు వొద్దు అని ఇంటికి పంపించినా ఇంకా ఏ మొహం పెట్టుకుని మళ్ళీ ప్రజలకు పొర్లు దండాలు పెడుతూ తిరుగుతున్నారో అర్దం కాట్లేదని ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ తుమ్మలపై ధ్వజమెత్తారు. ఖమ్మం నగరంలో 24, 27వ డివిజన్ లలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నగరం 24వ డివిజన్ శాంతి నగర్ నందు మాజీ గవర్నమెంట్ ఉద్యోగి నరసింహారావు, వారి కుమార్తె నిరోషా ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో, ఖమ్మం నగరం 27వ డివిజన్ రత్న గార్డెన్స్ నందు ఆర్య వైశ్య చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం నాయకులు మిట్టపల్లి రవి అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలోనూ పువ్వాడ మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి ని ఇప్పటికే ప్రజలు ఛీ.. అన్నా మళ్ళీ ఇంకా ఏ మొహం పెట్టుకుని ఇక్కడ ప్రజలకు పోర్లుడు దండాలు పెడుతూ తిరుగుతున్నారో అర్దం కావడం లేదన్నారు. ఎమ్మెల్యేగా.. మంత్రి గా ఉన్న మీరు ప్రజలకు ఏం చేశారని.. ఒకవేళ చేస ఉంటే ప్రజలు ఎందుకు మిమ్మలని తిరస్కరించారు అని ప్రశ్నించారు. ఇక్కడ మీరు చేసింది ఏమి లేదు.. కేవలం అధికారం ను అనుభవించి ప్రజలను బూతు పురాణంతో భయ బ్రాంతులను చెయ్యడం తప్ప ఎం చేయలేదు అన్నారు. సత్తుపల్లిలో గెలిచి మంత్రిగా ఉన్నపుడు సత్తుపల్లి కి చేశారు.. పాలేరులో గెలిచి మంత్రిగా ఉన్నపుడు పాలేరు కి చేశారు. ఖమ్మం కు ఏం చేశావు.. ఏమీ చేయలేదు. మొండి చెయ్యి ఇచ్చావని విమర్శించారు. 40ఏళ్ల అనుభవం అని చెప్పుకుంటూ ఒక్క అవకాశం ఇవ్వండి అని పోర్లు దండాలు పెట్టడం చూస్తే అధికార దాహం తప్ప మీరేం కనిపించడం లేదన్నారు. మొండి చెయ్యి మీద పోటీ చేస్తున్నాడు..40 ఏళ్ల పాటు ఏ కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా చేశారో అదే కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్నాడు.. ఇదే నా మీరు చెప్పే నీతి నిజాయితీ.. ఇంకా ఎంత మందిని రాజకీయ సమాది చేస్తారన్నారు. ఇప్పుడు కొత్తగా ఖమ్మంలో అదే కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేయడమే కాకుండా పొర్లు దండాలు పెట్టుకుంటు తిరుగుతున్నాడు. నాపై పోటీ చేసి ఓడిపోయిన వాడిని కేసీఅర్ పిలిచి మంత్రి పదవి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ని చేస్తే అదే కేసీఅర్ ను దూషిస్తున్నవ్ ఇదేం న్యాయమన్నారు. జిల్లాలో ఇంత మంచి అవకాశం ఇచ్చి జిల్లాలో ఏక చక్రాధిపత్యం ఇస్తే నువ్వేం చేశావ్.. మమ్మల్ని తొక్కినవ్.. జిల్లాలో బిఆర్ఎస్ అభ్యర్థులందరిని ఓడించినవ్, పార్టీకి వెన్నుపాటు పొడిచి పోయావని ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్ని కృష్ణరావు, మెంతుల శ్రీశైలం, వేములపల్లి వెంకన్న, కార్పొరేటర్ మగ్బూల్, ఎన్నికల సమన్వయకర్త సభ్యులు పల్లా రాజశేఖర్, పారా నాగేశ్వరరావు, అమరగాని వెంకన్న, వరద నరసింహారావు, రెహమాన్, తాజ్ఉద్దీన్, రామారావు, యర్రా అప్పారావు, పత్తిపాక అప్పారావు, శ్రీదేవి, రజినీ, అరుణ, మాధవి, ఇందిరా తదితరులు ఉన్నారు.